RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:142 MONDAY ,NOVEMBER 02 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :142 సోమవారం, నవంబర్ 02, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



సన్న బియ్యం ధరలకు చెక్ అక్రమ నిల్వలపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం..!

రూ.66కే బియ్యం లభ్యమయ్యేలా చర్యలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో సన్న బియ్యం ధరల పెరుగుదలపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ నినో పేరుతో ధరలు పెంచినా లేదా అక్రమ నిల్వలతో



కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు మరియు రైస్ మిల్లర్లతో జరిపిన చర్చల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. బిపిటి రకం బియ్యం ధర కిలో రూ.66 మించకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఆర్ఎన్ఆర్ రకం బియ్యం ధరలపై కూడా త్వరలోనే ప్రత్యేక సమీక్ష జరుపుతామని తెలిపారు.బియ్యం ధరల నియంత్రణ కోసం ఐదు శాఖల అధికారులు మిగతా2లో



రైతు సంక్షేమమే ధ్యేయంగా కేటీఆర్ గర్జన

కాంగ్రెస్ పాలనలో కరువు పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం

తెలంగాణ పత్రిక ప్రతినిధి అదిలాబాద్: ఆదిలాబాద్ గడ్డపై గులాబీ శకం ఉప్పెనలా కదిలింది. ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ కళా శాల ఆవరణలో నిర్వహించిన రైతు గర్జన సభ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని సృష్టించిన కృత్రిమ కరువు అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ కంటే రెండింతల వర్షపాతం లోటు ఉన్న పొరుగు రాష్ట్రాల్లో లేని కరువు, అక్షయ పాత్ర లాంటి సాగునీటి వనరులు ఉన్న మన రాష్ట్రంలో ఎందుకు తాండవిస్తోందని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల సమయంలో కోకొల్ల లుగా హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నేడు రైతులకు కనీసం సాగునీరు, పెట్టుబడి సాయం అందించ కుండా మోసం చేస్తోందని విమర్శించారు. ఎగ్గొట్టిన మూడు విడతల రైతుబంధు బకా యిలతో పాటు ప్రస్తుత యాసంగి పెట్టుబడి మిగతా2లో

హైదరాబాద్‌కు తాగునీటి ఎద్దడి ముప్పు

అడుగంటిన జలాశయాలు, భూగర్భ జలాలు.. ప్రత్యామ్నాయ చర్యల్లో జలమండలి..!



తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ:

హైదరాబాద్‌లో తాగునీటి సమస్య ముప్పు పొంచి ఉంది. నగరానికి నీటిని అందించే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, మంజీరా, సింగూరు జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో ట్యాంకర్లకు డిమాండ్ పెరుగుతోంది. నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి చర్యలు చేపట్టడంతో పాటు పానీ యాప్, వాటర్ వారియర్స్ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సమస్య ముప్పు పొంచి ఉందా? మిగతా2లో



నవంబరు 3, 4 తేదీల్లో ఇందిరమ్మ ఫ్లాట్ల కేటాయింపు ఇ-లాటరీ: హౌసింగ్ బోర్డు వీసీ వి.పి. గౌతమ్..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ఈ రెండు లాటరీ ప్రక్రియలను ఆన్‌లైన్ విధానంలో చేపట్టి, యూట్యూబ్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు గౌతమ్ చెప్పారు. నివసిస్తున్న నియోజకవర్గంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో దరఖాస్తు చేసుకున్న వారిని గతంలో లాటరీ ప్రక్రియకు పరిగణనలోకి తీసుకోలేదు. అలాంటి వారిని గూగుల్ మ్యాపింగ్ ద్వారా ఏ నియోజకవర్గం పరిధిలోకి వస్తారో గుర్తించి సుమోటోగా లాటరీలో చేర్చినట్లు వివరించారు. నియోజకవర్గ మార్పు కోసం వచ్చిన వినతులను మిగతా2లో

మాజీ మంత్రి హరీశ్‌రావుపై సిద్దిపేటలో కేసు నమోదు




ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొత్త ఎఫ్ఐఆర్..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిద్దిపేట: మాజీమంత్రి హరీశ్‌రావు ఫోన్‌ట్యాపింగ్ కేసును పంజాగుట్ట పోలీసు స్టేషన్ నుంచి సిద్దిపేట వన్‌టౌన్‌కు బదిలీ చేశారు.. పాత ఎఫ్ఐఆర్‌తో పోలిస్తే కొత్త ఎఫ్ఐఆర్‌లో అదనంగా ఆరు సెక్షన్లను జోడించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో మాజీమంత్రి హరీశ్‌రావుపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. పంజాగుట్ట పీఎస్ నుంచి సిద్ధిపేట వన్‌టౌన్ 2లో

హైదరాబాద్‌లో కల్తీ ఆహారంపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఉక్కుపాదం

14 ప్రముఖ హోటళ్ల లైసెన్సులు రద్దు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న బడా రెస్టారెంట్ల నిర్వాహకులపై టీజీ సేఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. నగరం నడిబొడ్డున ఉన్న గోల్కొండ, చార్మినార్ జోన్లలో ఏకకాలంలో 22 ప్రత్యేక బృందాలు మెరుపు దాడులు నిర్వహించి తీవ్ర అపరిశుభ్రతతో నడుస్తున్న 14 ప్రముఖ హోటళ్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేయగా, మిగతా2లో



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టివేత..!

- రూ.60 లక్షల విలువైన నకిలీ కరెన్సీ స్వాధీనం
- రాజస్థాన్‌కు చెందిన 19 ఏళ్ల యువకుడి అరెస్ట్..
- ముంబైకి తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీ మొత్తంలో నకిలీ కరెన్సీని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.60 లక్షల ముఖ విలువ కలిగిన నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను ముంబైకి తరలిస్తున్న రాజస్థాన్‌కు చెందిన 19 ఏళ్ల యువకుడిని ప్రభుత్వ 2లో

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు..



- హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు
- నిందితుల చెర నుంచి 43 మంది మహిళలకు విముక్తి కల్పించిన పోలీసులు
- ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు
- నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం

2

బాన్సువాడలో పేలిన నాటుబాంబులు

- ఆరుగురికి తీవ్ర గాయాలు..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి కామారెడ్డి: కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ పరిధిలోని వడ్డెర బస్తీలో నాటుబాంబులు పేలిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ద్విచక్రవాహనంపై ఈ నాటుబాంబులను తీసుకెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడటంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

సన్న బియ్యం ధరలకు చెక్ అక్రమ నిల్వలపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం..!

రులు సమన్వయంతో రంగంలోకి దిగినట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని బేగం బజార్, నాంపల్లి, మహరాజ్‌గంజ్ వంటి ప్రధాన టోకు మార్కెట్లలో విస్తృతంగా దాడులు నిర్వహించి అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలపై 12 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మార్కెట్‌లో ధరలు నియంత్రణలోకి వచ్చే వరకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బియ్యం నిల్వలు సరిపడా ఉన్నాయని, కొరత వస్తుందనే ఆందోళనతో ప్రజలు అవసరానికి మించి కొనుగోళ్లు చేయవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. నిబంధనలు పాటించే వ్యాపారులకు సహకరిస్తామని, అక్రమాలకు పాల్పడితే మాత్రం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పకడ్బందీ చర్యలు అమలైతే త్వరలోనే సామాన్యులకు రూ. 66కే మేలు రకం సన్న బియ్యం లభించనున్నాయి..

హైదరాబాద్‌కు తాగునీటి ఎద్దడి ముప్పు

నగరానికి నీటిని అందించే ప్రధాన జలాశయాల్లో నిల్వలు రోజురోజుకూ తగ్గుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లో నీటి మట్టాలు పడిపోతుండగా.. మంజీరా, సింగూరు జలాశయాల్లోనూ నిల్వలు గణనీయంగా తగ్గాయి. కృష్ణా ప్రాజెక్టుల నుంచి వచ్చే నీరు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రస్తుతం గోదావరి జల్లలే నగరానికి ప్రధాన ఆధారంగా మారాయి. మరోవైపు భూగర్భ జలాలు అడుగంటడం, ట్యాంకర్లకు డిమాండ్ పెరుగుతుండటం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నాయి.

జలాశయాల్లో తగ్గుతున్న నీటి నిల్వలు

హైదరాబాద్‌కు ప్రధానంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలతో పాటు మంజీరా, సింగూరు, కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల నుంచి తాగునీరు సరఫరా అవుతోంది. అయితే ప్రస్తుతం ఈ వనరుల్లో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి.

ఉస్మాన్‌సాగర్ 3.9 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 2 టీఎంసీల నీరు మాత్రమే ఉంది.

హిమాయత్‌సాగర్: 4.2 టీఎంసీల సామర్థ్యానికి 2 టీఎంసీల నిల్వ ఉంది.

మంజీరా: 1.50 టీఎంసీల సామర్థ్యానికి కేవలం 0.19 టీఎంసీల నీరే అందుబాటులో ఉంది.

సింగూరు: 29.91 టీఎంసీల సామర్థ్యానికి 3.029 టీఎంసీల నిల్వ మాత్రమే ఉంది.

కృష్ణా ప్రాజెక్టుల నుంచి కూడా ప్రస్తుతం పరిమితంగానే నీరు అందుతోంది. ఈ నేపథ్యంలో గోదావరి జలాలు, ముఖ్యంగా ఎల్లంపల్లి నుంచి వస్తున్న నీరు నగరానికి కీలకంగా మారింది.

జంట జలాశయాల నీటి సరఫరాలో కోత

జలాశయాల్లో ఉన్న నీటిని ఎక్కువ కాలం వినియోగించుకునేలా జలమండలి సరఫరాను క్రమబద్ధీకరిస్తోంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నుంచి రోజుకు 40 ఎంజీడీల నీటిని సరఫరా చేయాల్సి ఉండగా.. ప్రస్తుతం 27 ఎంజీడీలకు తగ్గించినట్లు సమాచారం. అందుబాటులో ఉన్న నిల్వలను సుమారు 360 రోజులకు సరిపడేలా వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

భూగర్భ జలాలపైనా ఒత్తిడి

నగరంలో సుమారు 14.50 లక్షల నీటి కనెక్షన్లు ఉన్నాయి. రోజుకు దాదాపు 560 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరమవుతోంది. అయితే ఉపరితల జల వనరులతో పాటు భూగర్భ జలాలపైనా ఒత్తిడి పెరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు 11 మీటర్లకు పైగా పడిపోయినట్లు అంచనాలున్నాయి. 1,200 అడుగుల లోతు వరకు బోర్లు వేసినా నీరు పడని పరిస్థితులు కొన్ని చోట్ల కనిపిస్తున్నాయి.ట్యాంకర్లకు డిమాండ్ కూడా పెరుగుతోంది. గతంలో రోజుకు సుమారు 6 వేల ట్యాంకర్ల బుకింగ్‌లు ఉండగా.. ఇటీవల రెండు రోజులుగా ఈ సంఖ్య 8 వేలకు చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో నల్లా నీటి సరఫరాపైనా ప్రభావం పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సరఫరా కోతలు ఉన్నాయనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.

మంజీరా నీటిపై ఆధారపడే ప్రాంతాలకు ఇబ్బందులు?

హైదరాబాద్‌లోని 22 నియోజకవర్గాల పరిధిలో నగరం విస్తరించి ఉంది. వీటిలో తొమ్మిది నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాలకు మంజీరా పైపులైన్ల ద్వారా తాగునీరు అందుతోంది. మంజీరా నుంచి సరఫరాకు అంతరాయం ఏర్పడితే పలు ప్రాంతాలపై ప్రభావం పడే అవకాశం ఉంది.

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లో ఇప్పటికే భూగర్భ జలాల కొరతతో ట్యాంకర్లపై ఆధారపడుతున్న వారి సంఖ్య పెరిగింది. మంజీరా సరఫరా నిలిచిపోతే కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ, భరత్‌నగర్, మూసాపేట ప్రాంతాలు ప్రభావితమయ్యే ప్రమాదం ఉంది.

అలాగే పటాన్‌చెరు నియోజకవర్గం, ఖైరతాబాద్‌లోని ఎర్రమంజిల్, సోమాజిగూడ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోని యూసుఫ్‌గూడ, బోరబండ ప్రాంతాలపైనా ప్రభావం పడవచ్చు. కార్వాన్‌లోని షేక్‌పేట, టోలీచౌకీ, సనత్‌నగర్‌లోని అమీర్‌పేట, సనత్‌నగర్, రాజేంద్రనగర్‌లోని కిస్మత్‌పూర్, నార్సింగి, కుత్బుల్లాపూర్‌లోని నిజాంపేట, ప్రగతినగర్ ప్రాంతాలకూ మంజీరా నీటి సరఫరా కీలకం.

గోదావరి నీటితో మంజీరాకు అనుసంధానం

మంజీరా జలాశయాల్లో తగ్గుతున్న నిల్వల నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా గోదావరి నీటిని వినియోగించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల వెలిమెల గ్రామం సమీపంలో గోదావరి రింగ్ మెయిన్‌ను మంజీరా ఫేజ్-3, ఫేజ్-4 ప్రధాన పైప్‌లైన్లతో అనుసంధానించే పనులను జలమండలి అధికారులు చేపట్టారు. ఈ అనుసంధానం పూర్తయితే మంజీరాపై ఆధారపడే ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా గోదావరి నీటిని సరఫరా చేసే అవకాశం ఉంటుంది.

నీటిని వృథా చేస్తే జరిమానాలు

మరోవైపు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి ప్రజలకు సూచిస్తోంది. నల్లా నీటిని వృథా చేయడం, తాగునీటితో వాహనాలు కడగడం, పైపులతో ఫ్లోర్ క్లీనింగ్ చేయడం, నీటి ట్యాంకులు నిండినా మోటార్లు ఆపకుండా వదిలేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరిస్తోంది. నీటి వృథా స్థాయిని బట్టి భారీ జరిమానాలు విధించడంతో పాటు, అవసరమైతే నల్లా కనెక్షన్ తొలగించే చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేస్తోంది.

నీటి వృథాపై ఫిర్యాదు చేసేందుకు పానీ యాప్

నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రజల సహకారం కోరుతోంది. జలమండలి సిబ్బందితో మాత్రమే నగరవ్యాప్తంగా జరిగే నీటి వృథాను గుర్తించడం కష్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అందుకే ప్రజలు కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పానీ యాప్, వాటర్ వారియర్స్ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎవరైనా నీటిని వృథా చేస్తున్నట్లు కనిపిస్తే ఫొటోలు లేదా వీడియోలతో యాప్, వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని మంత్రి వెల్లడించారు. నీటి వృథాను అరికట్టేందుకు స్వచ్ఛందంగా పనిచేయాలనుకునేవారు గుర్తింపు కార్డుతో వాటర్ బోర్డు వెబ్‌సైట్‌లో సేవ్ వాటర్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవచ్చని సూచించారు. నీటి సంరక్షణలో సహకరించే వాలంటీర్లను భవిష్యత్తులో ముఖ్యమంత్రి కూడా అభినందిస్తారని చెప్పారు.

నీటి సమస్యపై రాజకీయ విమర్శలు

హైదరాబాద్‌లో తాగునీటి పరిస్థితిపై రాజకీయ విమర్శలు కూడా మొదలయ్యాయి. నగరంలో నీటి సమస్య తీవ్రంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కరువు కొనసాగుతోందంటూ విమర్శించారు. మరోవైపు కరువు పరిస్థితుల్లో రాజకీయ విమర్శలకు బదులుగా అందరూ కలిసి పరిష్కారానికి కృషి చేయాలని

నీటి పొదుపే తక్షణ పరిష్కారం

జలాశయాల్లో నిల్వలు తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, ట్యాంకర్లకు డిమాండ్ పెరగడం.. ఇవన్నీ హైదరాబాద్ నీటి నిర్వహణపై ఒత్తిడి పెరుగుతోందని సూచిస్తున్నాయి. ప్రత్యామ్నాయ వనరుల అనుసంధానం, సరఫరా క్రమబద్ధీకరణ వంటి చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకం. అవసరానికి మించి నీటిని వాడకుండా, ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది...

హైదరాబాద్‌లో కల్తీ ఆహారంపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఉక్కుపాదం

హైదరాబాద్ నగరంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న బడా రెస్టారెంట్ల నిర్వాహకులపై టీజీ సేఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. నగరం నడిబొడ్డున ఉన్న గోల్కొండ, చార్మి నార్ జోన్లలో ఏకకాలంలో 22 ప్రత్యేక బృందాలు మెరుపు దాడులు నిర్వహించి తీవ్ర అపరిశుభ్రతతో నడుస్తున్న 14 ప్రముఖ హోటళ్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేయగా, నిబంధనలు ఉల్లంఘించిన మరో 8 హోటళ్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. బయటకు అట్టహాసంగా కనిపించే అనేక బడా హోటళ్ల వంటగదుల్లో ఎలుకలు, బొద్దింకలు స్వైరవిహారం చేస్తున్న దృశ్యాలు అధికారులనే తీవ్ర విస్మయానికి గురిచేసాయి. తనిఖీల సందర్భంగా హోటళ్ల కిచెన్లలో నెలకొన్న దుస్థితి చూసి అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగునీటి నిల్వలు, గ్రీజు పట్టిన గోడల మధ్యే ఏళ్ల తరబడి వంటలు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడులలో దాదాపు 544 కిలోల కుళ్లిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలను అధికారులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అలాగే పలుమార్లు కాగబెట్టిన 13 కిలోల ప్రమాదకర వంటనూనెను పారబోశారు. గుడిమల్కాపూర్‌లోని ఒక కబాబ్ సెంట్రల్ కిచెన్‌లో చీపుర్లు, చెప్పుల పక్కనే బకెట్లలో కూరలు నిల్వ ఉంచడం, వంటగదిలో పిల్లులు, ఎలుకల సంచారాన్ని చూసి టాస్క్‌ఫోర్స్ అధికారులు షాక్‌కు గురయ్యారు. అదేవిధంగా రేతిబౌలిలోని ఒక రాయల్ అరేబియన్ రెస్టారెంట్‌లో తాగునీటి ట్యాంకులోనే బొద్దింకలు ఈత కొడుతుండగా, నయాపూల్‌లోని ఒక ప్రముఖ బిర్యానీ సెక్షన్‌లో మురుగునీరు నిలిచి ఉండటం మరియు ఆహారంపై న్యూస్ పేపర్లు కప్పడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్న 14 రెస్టారెంట్ల లైసెన్సులను ఫుడ్ సేఫ్టీ అధికా రులు తక్షణమే రద్దు చేస్తూ వాటి వ్యాపార కార్యకలా పాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. లైసెన్స్‌లు రద్దయిన వాటిలో శాలిబండ షా గౌస్, నయాపూల్ నయాబ్, దిల్‌సుఖ్‌నగర్ మెహఫిల్ వంటి బడా హోటళ్లతో పాటు టోలిచౌకిలోని శ్రీ రాఘవేంద్ర ఉడిపి, అల్సబా హోటల్, సంతోష్‌నగర్‌లోని లక్కీ రెస్టారెంట్, శ్రీ రాఘవేంద్ర ఉడిపి బ్రాంచ్ ఉన్నాయి. వీటితో పాటు గుడిమల్కాపూర్‌లోని సిద్ధిక్ కబాబ్, బాలాజీ డాబా, మలక్‌పేట్ సోహైల్ రెస్టారెంట్, అక్షయ టిఫిన్స్, మాసబ్ ట్యాంక్ డైన్ హిల్, ఎంజేఆర్ రోడ్ వెంకటేశ్వర హోటల్, రేతిబౌలి అజీబో రెస్టారెంట్ల లైసెన్సులను సైతం అధికా రులు సస్పెండ్ చేశారు. మరోవైపు నిబంధనలు తుంగలో తొక్కిన 8 బడా సంస్థలకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఫలక్‌నుమాలోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, మాసబ్ ట్యాంక్‌లోని గోల్కొండ హోటల్ అండ్ రిసార్ట్స్, శాలిబండ పిస్తా హౌస్, చార్మినార్ మాండీ ఎట్ 36, హోటల్ నబీ, సంతోష్‌నగర్ స్వీకార్ హోటల్, టోలిచౌకి ఇంపీరియల్ మల్టీ క్యూజిన్, లక్డీకాపూల్‌లోని తైబా బేకరీలకు ఈ నోటీసులు ఇచ్చారు. కల్తీ జరిగిందన్న పక్కా అనుమానంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు 21 ఆహార నమూనాలను సేకరించి పరిశోధన నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. లాభాల కక్కుర్తితో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఎంతటి బడా రెస్టారెంట్‌నైనా ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టివేత..!

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీ మొత్తంలో నకిలీ కరెన్సీని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.60 లక్షల ముఖ విలువ కలిగిన నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను ముంబైకి తరలిస్తున్న రాజస్థాన్‌కు చెందిన 19 ఏళ్ల యువకుడిని ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్‌పీ), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) సంయుక్తంగా పట్టుకున్నారు. అక్రమంగా నకిలీ నోట్లను తరలిస్తున్న వ్యవహారం వెలుగులోకి రావడంతో రైల్వే స్టేషన్‌లో కలకలం రేగింది.

జైపూర్ నుంచి ముంబైకి.. హైదరాబాద్ మీదుగా రవాణా

పోలీసుల వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాకు చెందిన శివరతన్ మహియా అనే యువకుడు నకిలీ కరెన్సీని తరలిస్తున్నట్లు గుర్తించారు. అదే ప్రాంతానికి చెందిన ఓం ప్రకాశ్ అనే వ్యక్తి నకిలీ నోట్లను ముంబైకి తీసుకెళ్లేందుకు అతడికి రూ.20 వేల పారితోషికం ఇస్తానని చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో అక్టోబర్ 28న జైపూర్ రైల్వే స్టేషన్‌లో నకిలీ నోట్లతో కూడిన బ్యాగును అతడికి అప్పగించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. జైపూర్ నుంచి బయలుదేరిన యువకుడు హైదరాబాద్‌లోని కాచిగూడకు చేరుకుని, అక్కడ కొంతసేపు బస చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. తొలుత మరో రైలులో ప్రయాణించాలనుకున్నప్పటికీ, వరదల కారణంగా రైలు రద్దు కావడంతో ముంబై ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లాలని అతడికి సూచించినట్లు విచారణలో వెల్లడైంది.

తనిఖీల్లో పట్టుబడిన నకిలీ కరెన్సీ

అక్టోబర్ 31న సుమారు మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది అనుమానంతో యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా రూ.60 లక్షల ముఖ విలువ కలిగిన నకిలీ కరెన్సీ నోట్లు బయటపడినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న నోట్లలో రూ.500 డినామినేషన్ నోట్లు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నకిలీ నోట్లను ముంబైలోని మరో వ్యక్తికి అప్పగించేందుకు తీసుకెళ్తున్నట్లు నిందితుడు విచారణలో చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రధానంగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్న ఓం ప్రకాశ్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం.

నకిలీ నోట్ల వెనుక మరెవరున్నారు?

ఈ నకిలీ కరెన్సీ ఎక్కడ తయారైంది? దీని వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? హైదరాబాద్, ముంబైతో పాటు ఇతర ప్రాంతాల్లో ఈ నోట్లను చలామణిలోకి తీసుకురావడానికి ఏమైనా ప్రయత్నాలు జరిగాయా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నకిలీ నోట్ల సరఫరా వ్యవహారంలో ఇతర వ్యక్తుల పాత్రను కూడా గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలు నకిలీ కరెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లావాదేవీలు లేదా నోట్ల గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని సూచిస్తున్నారు. రైల్వే స్టేషన్లలో నిరంతర తనిఖీలు, నిఘా ఎంత అవసరమో ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. నకిలీ కరెన్సీని తరలించే ప్రయత్నాన్ని సకాలంలో గుర్తించి అడ్డుకోవడం ద్వారా పోలీసులు కీలకమైన అక్రమ రవాణా వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు.

నేలను నేడు కాంగ్రెస్ పాలకులు ఎడారిగా మారుస్తున్నారని ఆవేదన

వ్యక్తం చేశారు. రైతుబంధు ఇవ్వడానికి నిధులు లేవంటున్న ప్రభుత్వం, ఢిల్లీకి మాత్రం క్రమం తప్పకుండా వసూళ్లు పంపుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నీళ్లు బంద్, కరెంట్ బంద్, చివరకు వ్యవసాయం కూడా బంద్ అయ్యే దుస్థితికి చేరిందని, అన్ని రంగాలకు హాలిడే ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పాలన సాగుతోందని మండిపడ్డారు. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను సక్రమంగా వినియోగించుకుని ఉంటే ఒక్క ఎకరం కూడా ఎండిపోయేది కాదని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకే ప్రాజెక్టులను బలిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ ఫ్యాక్టరీని నిర్వీర్యం చేయడం, పరిశ్రమలను గుజరాత్‌కు తరలిస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. సింగరేణి సంస్థను బొగ్గు కుంభకోణాలతో దివాలా తీయిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు తోడుదొంగల వలె వ్యవహరిస్తూ తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఇటీవల రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో చిన్నారులు మృతి చెందడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని పేర్కొంటూ, బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్రంలోని రైతులు అధైర్యపడవద్దని, మరో ఏడాదిలో కేసీఆర్ నాయత్వంలో మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని, రైతన్నల కష్టాలు తీరుస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. ఈ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చిన కర్షకులు, పార్టీ కార్యకర్తలు కేటీఆర్ ప్రసంగానికి హర్షధ్వానాలు తెలిపారు...

నవంబరు 3, 4 తేదీల్లో ఇందిరమ్మ ఫ్లాట్ల కేటాయింపు

ఇ-లాటరీ: హౌసింగ్ బోర్డు వీసీ వి.పి. గౌతమ్..?

నియోజకవర్గ మార్పు కోసం వచ్చిన వినతులను కూడా పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

మూడు విడతల్లో లక్ష ఇందిరమ్మ ఫ్లాట్ల నిర్మాణం:

హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారుల వివరాలన్నింటినీ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసి, ఆన్‌లైన్ విధానంలో డ్రా నిర్వహించడం వల్ల ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ లాటరీ ప్రక్రియను లైవ్ స్ట్రీమింగ్ చేయడంతో పాటు భవిష్యత్తులో ఎప్పుడైనా వీక్షించేలా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయాలని మంత్రి సూచించిన సంగతి తెలిసిందే. కోర్ అర్బన్ పరిధిలో మూడు విడతల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లు నిర్మించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గతంలో ప్రకటించారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుపై సిద్దిపేటలో కేసు నమోదు

పంజాగుట్ట పీఎస్ నుంచి సిద్ధిపేట వన్‌టౌన్ స్టేషన్‌కు బదిలీ అయిన కేసులో తాజాగా కొత్త ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌కు అదనపు సెక్షన్లు జోడిస్తూ కేసులు నమోదు చేశారు. పాత ఎఫ్ఐఆర్‌తో పోలిస్తే కొత్త ఎఫ్ఐఆర్‌లో అదనంగా నాలుగు ఐపీసీ సెక్షన్లు (419, 420, 467, 406) తో పాటు ఐటీ యాక్ట్ 66సీ, 66డీ సెక్షన్లు జోడించారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో గతంలో పంజాగుట్ట పీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా హరీశ్‌రావు, ఏ2గా మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ఉన్నారు. చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో 2024 డిసెంబర్ 1వ తేదీన పంజాగుట్ట పీఎస్‌లో తొలిసారి కేసు నమోదు చేయగా, 2023లో తన ఫోన్‌తో పాటు తన భార్య ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని చక్రధర్ ఆరోపించారు.

బాన్సువాడలో పేలిన నాటుబాంబులు

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ పరిధిలోని వడ్డెర బస్తీలో నాటుబాంబులు పేలిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ద్విచక్రవాహనంపై ఈ నాటుబాంబులను తీసుకెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడటంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఘటన జరిగిన తీరుపై ప్రాథమిక ఆధారాలు సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ వేగవంతం చేశారు. ఈ నాటుబాంబులను ఎక్కడి నుంచి తయారు చేసి తెస్తున్నారు, ఎవరి కోసం ఎక్కడికి తరలిస్తున్నారనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు...

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు..

హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. దాడుల సమయంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర

- ఐదో రోజు ఇల్లంతకుంటకు చేరిన బృందం

ఇల్లంతకుంట, నవంబర్ 1 తెలంగాణ పత్రిక

కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు వెంటనే పూర్తి చేసి కన్నెపల్లి పంపులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు చేపట్టిన 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర ఐదో రోజు ఇల్లంతకుంటకు చేరుకుంది. ఆదివారం ఉదయం చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర ఎక్స్ రోడ్డు వద్ద మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఈ యాత్రను ప్రారంభించారు. అక్కడి నుండి బోయినపల్లి, కొదురుపాక మీదుగా మిడ్ మానేరు



రిజర్వాయర్ ను సందర్శించి, మాన్వాడ మీదుగా ఇల్లంతకుంటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా యాత్ర నిర్వాహకులు మాట్లాడుతూ, గోదావరిలో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ కాళేశ్వరం పంప్ హౌస్ లను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం వల్ల రైతులకు సాగునీటి సమస్యలు వస్తున్నాయని ఆరోపించారు. మేడిగడ్డ వద్ద సుమారు 20 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోందని, ఆ నీటిని ఎత్తిపోసే అవకాశాన్ని ప్రభుత్వం వినియోగించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కేటీఆర్ సూచించిన సమయంలోనే నీటిని ఎత్తిపోసి ఉంటే ప్రస్తుత సాగునీటి ఇబ్బందులు ఉండేవి కావని అభిప్రాయపడ్డారు.బీఆర్ఎస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ యాత్రలో కాశీపాక వాసు, ఆరెపల్లి సురేష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, పారుపల్లి అనిల్, మేకల నవీన్, గుండబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3న రాజన్న సిరిసిల్ల నేలపై తెలంగాణ జానపద కళాకారుల చరిత్ర సృష్టించే మహోత్సవం

-జానపద కళాకారుల ఆత్మగౌరవ ప్రతీక తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల

రాష్ట్రవ్యాప్తంగా సాదర ఆహ్వానం సిరిసిల్ల తెలంగాణ మట్టి సువాసనలను తమ పాటలతో, ఆటలతో విశ్వవ్యాప్తం చేస్తున్న జానపద కళాకారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, తెలంగాణ ఫోక్ అసోసియేషన్ మరియు తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు నవంబర్ 3న మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ చారిత్రాత్మక వేడుకలను రాష్ట్రంలోని సమస్త కళాకారులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు, వర్తక వాణిజ్య వ్యాపారులు మరియు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి దిగ్విజయంగా పూర్తి చేయాలని నిర్వాహకులు హృదయపూర్వక పిలుపునిచ్చారు. ఈ మహా వేడుకల విజయవంతం



కోసం రాజన్న సిరిసిల్ల జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాష్ట్రంలోని నలుమూలల నుంచి విచ్చేసిన జానపద కళాకారులు, అసోసియేషన్ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమ ఏర్పాట్లపై కూలంకషంగా చర్చించారు. తెలంగాణ నేల మూలమూలలా విస్తరించిన జానపద కళలను, సంస్కృతి సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, సమాజంలో కళాకారులకు దక్కాల్సిన సముచిత గౌరవాన్ని మరియు తగిన గుర్తింపును సాధించిపెట్టడమే లక్ష్యంగా ఈ ఫోక్ ఇండస్ట్రీ రూపుదిద్దుకుందని నాయకులు కొనియాడారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలన్నింటి నుంచి గాయకులు, నాట్య నిపుణులు, వివిధ రకాల జానపద కళారూపాల నిపుణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకను విజయవంతం చేయాలని కోరారు. కళాకారులతో పాటు అన్ని కుల సంఘాల ప్రజలు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజాప్రతినిధులు, జానపదాన్ని ఆరాధించే ప్రతి ఒక్కరూ స్వయంగా విచ్చేసి మన మట్టి కళలకు సంపూర్ణ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు పత్తిపాటి రమణాకర్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. సత్తార్, ఉపాధ్యక్షులు కళాంజలి రాజేష్, ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, నాయకులు తేలు విజయ, ఏడమల శ్రీధర్ రెడ్డి, మాట్ల తిరుపతి, జడల రమేష్, వడ్లకొండ అనిల్ కుమార్, బుర్ర సతీష్, చికోడు నరసింహులు, మల్లిక్ తేజ, మహంకాళి ప్రసాద్ మరియు కార్యవర్గ, గౌరవ సభ్యులందరూ పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

ఇల్లంతకుంట నవంబర్ 1 తెలంగాణ పత్రిక:

నూతనంగా ఎన్నికైన ఇల్లంతకుంట మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఒరుపుల రాములు యాదవ్ కు ఓగులపూర్, గొల్లపల్లి గ్రామ యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఒరుపుల రాములు, ఉపాధ్యక్షుడు గంట రంజాన్ యాదవ్ తో పాటు గౌరవ అధ్యక్షుడు మల్లేశం, కోశాధికారి రాజ శేఖర్, కార్యదర్శి రాజయ్య, కార్యవర్గ సభ్యుడు మేడకొక్కుల దేవరాజులను శాలువాలతో సత్కరించారు.ఈ



కార్యక్రమంలో ఓగులపూర్ యాదవ సంఘం అధ్యక్షుడు నూకల పరశురాములు, గొల్లపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు దాసరి ఎల్లయ్య, నాయకులు జక్కుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మేడకొక్కుల కనుకయ్య, కార్యదర్శి ఆత్మకూరి దేవయ్య, కోశాధికారి నూకల శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు నూనె అయిలయ్య, మాజీ సర్పంచ్ ఎరవెల్లి మల్లయ్య, పిల్లి కనకయ్య, రాధరపు పరశురాములు, గొల్లపల్లి యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఓరుపుల పరుశురాములు, కుడుదల రాజు, ఉప సర్పంచ్ ఓరుపుల లక్ష్మణ్, సొసైటీ అధ్యక్షులు, మాజీ యాదవ సంఘం అధ్యక్షులు మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొని యువకుడు మృతి

వలిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు -- దర్యాప్తు ప్రారంభం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం : సెప్టెంబర్ 1

తొర్రూరు--వలిగొండ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు వలిగొండ పోలీసులు తెలిపారు. పోలీసుల ప్రెస్‌నోట్ ప్రకారం జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన ధౌపటి వీరస్వామి (36) యూనియన్ బ్యాంకులో ఏరియా మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అక్టోబర్ 31వ తేదీ రాత్రి తన స్వగ్రామం నుంచి హోండా యూనికార్న్ మోటార్‌సైకిల్‌పై హైదరాబాద్‌కు వెళ్తుండగా రాత్రి 10:30 గంటల సమయంలో అంబోజు సత్యరాములు




వ్యవసాయ పొలం సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆయన నుదుటి భాగంలో తీవ్ర గాయమై సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతుడి సోదరుడు ధౌపటి ఉప్పలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 293/2026, బీఎన్ఎస్ సెక్షన్ 106(1) ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మెదక్ జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

-ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి

-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 01 నవంబర్




జిల్లా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్-- 1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.


కేటీఆర్‌కు ఘన స్వాగతం.. బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం!

-రామాయంపేటలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం.

-భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు.. పుష్పగుచ్ఛాలతో కేటీఆర్‌కు ఆహ్వానం.

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 01 నవంబర్





బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆది లాబాద్‌లోని డైట్ కాలేజీ మైదానంలో నిర్వహించనున్న రైతు గర్జన భారీ బహిరంగ సభకు వెళ్తున్న కేటీఆర్ ఆదివారం రామాయంపేట బైపాస్ రోడ్డు లోని ఆదా హోటల్ వద్దకు చేరుకోగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా ఆహ్వానించారు. కేటీఆర్ రాక సందర్భంగా రామాయంపేట బైపాస్ వద్ద పార్టీ శ్రేణుల్లో సందడి నెలకొంది. నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుక



పాపన్నపేట, నవంబర్ 01:(తెలంగాణ పత్రిక)



మెదక్ యువ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు పుట్టిన రోజు వేడుకను ఆదివారం పాపన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తా సమీపన కేకు కట్ చేశారు. పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,సర్పంచులు పావని, రాణెమ్మ, స్వప్న, విజయదుర్గా, సుశీల, అంజయ్య, శ్రీనివాస్, నాయకులు గోవింద్ నాయక్,ఖలీమ్,కిష్టయ్య,సంగమేశ్వర్,భూమన్న,మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండల బీజేపీ కార్యదర్శిగా సభావత్ నరేష్

కల్వకుర్తి నవంబర్. 1 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం వెంకటాపూర్ తండాకు చెందిన సభావత్ నరేష్ ను మండల బీజేపీ కార్యదర్శిగా, క్రియాశీలక కార్యకర్తగా నియమిస్తూ రాష్ట్ర అధినాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా సభావత్ నరేష్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి, గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏఎంసి చైర్మన్ కు ఘన సన్మానం



ఇల్లంతకుంట నవంబర్ 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ కు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏఎంసి చైర్మన్ గా నియమితులవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నా రు.

పోతుగల్లు గ్రామంలో మొగుళ్ళపల్లి ఎస్సై ముప్పు సురేష్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) నవంబర్ 1

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పోతుగల్లు గ్రామంలో మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్ ఆధ్వర్యంలో కార్డెన్స్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వెహికల్స్ టూ వీలర్స్ అండ్ ఫోర్ వీలర్స్ డాక్యుమెంట్స్ మరియు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు పరిశీలించారు ప్రతి ఒక్క వెహికల్ కు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఎస్సై చిట్యాల ఎస్ఐ, మొగుళ్ళవల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నివాసంలో మంత్రులతో షబ్బీర్ అలీ

కామారెడ్డి, నవంబర్ 1 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఢిల్లీలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో సీనియర్ నాయకులతో కలిసి ఓటు బచ్చవ్ – దేశ్ బచ్చవ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి బయలుదేరిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

పురుగుల మందు తాగి ఒకరి మృతి

ముథోల్,01నవంబర్(తెలంగాణ పత్రిక)



జీవనోపాధి కోసం వలస వచ్చిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్ర వెల్లి మండలం అంజి గ్రామానికి చెందిన వాగ్మారే సంజీవ్ (45) కుటుంబంతో కలిసి ముథోల్ మండలం పిప్రి గ్రామానికి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నా రు. అక్టోబర్ 31న మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయాడు. గ్రామ శివారులోని పంట పొలాల్లో పురుగుల మం దు సేవించడంతో విషయం తెలుసుకున్న కుటుంబీకులు 108 అంబులెన్స్ లో భైంసా, నిర్మల్ ఆసుపత్రికి తరలి ంచారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. మృతుడి కుమారుడు వాగ్మారే మనోజ్ ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన పోలీస్ అధికారులకు యూత్ కాంగ్రెస్ అభినందనలు

-కేశంపేట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పరమేష్‌లకు ఘనంగా సన్మానం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)





రంగారెడ్డి జిల్లా,కేశంపేట పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పర మేష్‌లకు యూత్ కాంగ్రెస్ నాయ కులు మర్యాదపూర్వకంగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోలీస్ అధికారులను శాలు వాలతో సత్కరించి, నూతన బాధ్య తల్లో విజయవంతంగా కొనసాగా లని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తూ.. పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మండలంలో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నూతన అధికారుల ఆధ్వర్యంలో పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనాథ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎం.డి. అమేర్, శ్రీధర్, మండల వైస్ ప్రెసిడెంట్ రాఘవేందర్, అఖిల్, అజహార్, ఇసాక్, వంశీ, రాజు, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరంలో ఓ నెగెటివ్ రక్తం ఇచ్చిన రమేష్ రెడ్డి



కామారెడ్డి ,నవంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న సరంపల్లి గ్రామానికి చెందిన చెందిన రాజవ్వ అనే పేషెంట్ కు అత్యవసరంగా అతి తక్కువ మందిలో ఉండే రక్తం ఓ నెగెటివ్‌అవసరం కాగా పేషెంట్ కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో కుప్రియల్ గ్రామానికి చెందిన జిల్లెల రమేష్ రెడ్డి ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి మానవతా దృక్పథంతో రక్తం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రక్తదాతల సేవా సమితి నిర్వహకులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు అత్యవసర సమయంలో రక్తం ఇచ్చి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని కోరారు.ఎవరికీ ఎప్పుడు, ఎక్కడ రక్తం అవసరం ఉన్న 966662 0006,9848687025 నంబర్లను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లిగడ్డ ప్రసాద్ పేషంట్ కుటుంబ సభ్యులు ఆకుల పెద్దరాజు,బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తుపానుపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి..

-రైతులు వరి కోతలను వాయిదా వేయాలి

-మండలాల్లోనే అధికారులు అందుబాటులో ఉండాలి.

-అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో మెదక్ జిల్లా అధికారులకు, రైతులకు కలెక్టర్ ప్రతిమాసింగ్ కీలక సూచనలు

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 01 నవంబర్



అర్నబ్ తుపాను ప్రభావంతో వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ పంటల నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో. అప్రమత్తత కొనసాగించాలని సూచించారు. రైతులను ముందుగానే అప్రమత్తం చేసి పంట రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు అందించాలన్నారు. రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని సూచించారు, పంటలు చేతికి వచ్చిన వరి ధాన్యాన్ని సంరక్షించుకోవాలని వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిస్తో రక్షించుకోవాలన్నారు అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

సచ్చిదానంద స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు







పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 01 (తెలంగాణ పత్రిక)

అవధూత దత్త పిఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ. గణపతి సచ్చిదానంద స్వామిజీ వారు మంథని ధన్వాడ శుభ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో కలిసి స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవడంతో పాటు శివకిరణ్ గార్డెన్స్ లో సచ్చిదానంద స్వామిజీ వారి భక్తి ప్రవచనాలు ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు తిలకించారు ముందుగా మంత్రి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మేయర్, మున్సిపల్ చైర్మన్ పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పూజారులు స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు..

ఓటు హక్కు పరిరక్షణ కోసం రాంలీలా మైదాన్‌లో పోరాటం

-ఓట్ల తొలగింపుపై కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

-ఢిల్లీలో ఆందోళనలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెలుగంటి మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)





దేశంలో ఓటర్ల జాబితా నుంచి ఓట్ల తొలగింపు వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళన ఢిల్లీలో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదికగా పెద్దఎత్తున పోరాటం చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెలుగంటి మధుసూదన్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగించబడుతున్నాయని, ముఖ్యంగా పేదలు, సామాన్య ప్రజల ఓటు హక్కుకు ముప్పు వాటిల్లుతోందని ఆరోపించారు. ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు అంశంపై దేశవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రాంలీలా మైదాన్‌లో నిర్వహించే పోరాటానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంపై స్పందిస్తూ, రైళ్ల సౌకర్యం లేకపోయినా అనేక ప్రాంతాల నుంచి ప్రజలు ఢిల్లీకి చేరుకోవడం ఓటు హక్కుపై వారికున్న చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ప్రతి పౌరుడి ఓటు హక్కుకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా సీఎం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెలుగంటి మధుసూదన్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఓటు హక్కు పరిరక్షణకు మద్దతు తెలిపారు.

రాష్ట్ర స్థాయి నమూనా పార్లమెంట్‌లో మెరిసిన రక్షిత



-రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు


నంగునూరు, నవంబరు 1(తెలంగాణ పత్రిక):





రాష్ట్ర స్థాయి మాక్ పార్లమెంట్ పోటీలలో అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని జీల రక్షిత ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును సాధించింది. పాఠశాలకు, సిద్దిపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచి ంది. హైదరాబాద్‌లోని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకే షనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ) ఆధ్వ ర్యంలో అక్టోబరు 30, 31 తేదీలలో రెండు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాలల మాక్ పార్ల మెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో తెలం గాణలోని 33 జిల్లాల నుంచి ఎంపికైన 66 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కేవలం ఎనిమిది మందిని మాత్రమే ఉత్తమ పార్లమెంటేరియన్లుగా ఎం పిక చేశారు. ఆ ఎనిమిది మందిలో జీల రక్షిత చోటు దక్కించుకోవడం విశేషం. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డా. నవీన్ నికోలస్ చేతుల మీదుగా రక్షిత ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంద జాన య్య మాట్లాడుతూ, పోటీలలో విద్యార్థుల నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన, పార్లమెంటరీ విధానాలపై పట్టు, సభలో వ్యవహరించే తీరు వంటి అంశాలను నిశితంగా పరిశీలించారని తెలిపారు. 66 మంది విద్యార్థులలో కేవలం ఎనిమిది మందికి మాత్రమే ఈ అరుదైన గుర్తింపు లభించిం దన్నారు. వారిలో తమ పాఠశాల విద్యార్థిని రక్షిత ఉండటం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు. ఈ విజయంలో గైడ్ టీచర్‌గా వ్యవహరించిన అధ్యాపకు రాలు సీహెచ్. రజని మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. రక్షితతో పాటు రజనిని ప్రత్యేకంగా అభినందించారు. గైడ్ టీచర్ సీహెచ్. రజని మాట్లాడుతూ, రక్షితలోని ప్రతిభను గుర్తించి సరైన మార్గదర్శకత్వం అందించడం ఆనం దంగా ఉందన్నారు. ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం, హుందాగా వ్యవహరించడం, పార్లమెంటరీ విధానా లను అర్థం చేసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. రక్షిత తన ప్రతిభతో ఈ ఘన విజయాన్ని సాధించిందని కొనియాడారు. పాఠ శాల సీనియర్ అధ్యాపకులు డా. ఎస్. శ్రీనివాస్ రక్షి తను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సాం ఘిక శాస్త్ర అధ్యాపకులు ఎ. శ్రీనివాస్, ఎస్. రవీందర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రక్షితకు శుభాకాంక్షలు తెలిపా రు. సీనియర్ అధ్యాపకులు నర్సయ్య, సుధాకర్, పరశురాములు, స్వాతి, మాధవి, రవీందర్ తదిత రులు అభినందనలు తెలియజేశారు. పాఠశాల విద్యా ర్థులు కూడా రక్షిత విజయంపై హర్షం వ్యక్తం చేశా రు. రాష్ట్ర స్థాయి వేదికపై జీల రక్షిత సాధించిన ఈ ఘన విజయం అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ కే కాకుండా సిద్దిపేట జిల్లా విద్యారంగానికి కూడా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది.

మైలారం గ్రామంలో వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి,నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గుగులోతు రాంసింగ్ నాయక్ కుమార్తె వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమార్ స్వామి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, పెద్ద తండా సర్పంచ్ లావుడియా బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు బానోతు రమేష్, లకావత్ రవి, ధరావత్ వాసు భూక్యా, మల్లేష్, ధరావత్ సురేష్ తదితర నాయకులు, పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన:: ప్రిన్సిపల్ రామకృష్ణ



కరీంనగర్ జిల్లా నవంబర్ 1 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఈరోజు కరీంనగర్లోని శ్రీ రాజరాజేశ్వర (ఎస్ ఆర్ ఆర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎస్ సిఏసి కెరియర్ గైడెన్స్ సేల్ హైదరాబాద్ కు చెందిన రుచిత అసోసియేట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది 500 పైగా ఉద్యోగాలకు వివిధ జిల్లాల నుంచి అభ్యర్థులు తరలివచ్చారు మున్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ మాట్లాడుతూ నిరుద్యోగులు చదవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

కోహాన్స్ (సువెన్) కెమికల్ పరిశ్రమలో మరో ప్రమాదం.. కార్మికుడి మృతి

-మూడు నెలల్లోనే రెండు ప్రమాదాలు.. కార్మికుల భద్రతపై ఆందోళన

సూర్యాపేట, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):




సూర్యాపేట జిల్లాలోని కోహాన్స్ (సువెన్) కెమికల్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పుప్పాల వెంకన్న (38) అనే కార్మికుడు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలవడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు సమాచారం. కాగా, గత మూడు నెలల వ్యవధిలోనే పరిశ్ర మలో రెండు ప్రమాదాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. వరుస ప్రమాదాలతో కార్మికుల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు ఏ మేరకు అమలవుతున్నాయి? ప్రమాదాల నివారణకు యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? అనే అంశాలపై చర్చ జరుగుతోంది. కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించేలా పరిశ్రమలో భద్రతా చర్యలను పటిష్టం చేయాలని, ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఢిల్లీ తెలంగాణ భవన్‌లో 'దేశ్ బచావో

-ఓటు బచావో' కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం । సెప్టెంబర్ 1:



ఢిల్లీ తెలంగాణ భవన్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి (బాస్) ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు 'దేశ్ బచావో -- ఓటు బచావో' కార్యక్రమంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కలిసి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. వలిగొండ పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్ సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతనగృహప్రవేశంలో పాల్గొన్న చంద్ర ధన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కటికేల శేఖర్ యాదవ్



కల్వకుర్తి నవంబర్. 1 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చంద్ర ధన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కటికేల శేఖర్ యాదవ్ ఈరోజు కొత్తూరు మండలం ఇనుముల నర్వ గ్రామంలో కరుణాకర్ యాదవ్ భవాని లా నూతన గృహప్రవేశంలో పాల్గొని వారిని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కటికేల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లిలో ఫ్లెక్సీల రగడ!

-రెండు గ్రూపులుగా చీలిపోయిన బీఆర్ఎస్ శ్రేణులు

-బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి దూరంగా ఉన్న మధుసూదనాచారి వర్గం

ఉద్యమకారులు వర్సెస్ పార్టీ ఫిరాయింపు దారులుగా చీలిపోయిన గులాబీ శ్రేణులు

-బీసీ నేత అయినందుకే ఫ్లెక్సీలో మధుసూదనాచారి ఫోటో ముద్రించకుండా అవమానించారని ఆగ్రహం

-మొగుళ్ళపల్లిలో త్వరలోనే మరో బీఆర్ఎస్ కార్యాలయం ఏర్పాటుకు సిద్ధమవుతున్న మధుసూదనాచారి వర్గం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) నవంబర్,1

బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి 3 సంవత్సరాలు గడుస్తున్న క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులను, ఒత్తిళ్లను తట్టుకొని.. బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బీఆర్ఎస్ క్యాడర్ అంతా నానా తంటాలు పడుతుంటే..భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్సెస్ మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిగా గులాబీ శ్రేణులు రెండుగా చీలిపోయి..ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా గ్రూపు రాజకీయాలను చేస్తున్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అనుచరులు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవానికి సిరికొండ మధుసూ దనాచారి వర్గానికి ఆహ్వానం అందకపోవడం..మరియు కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మధుసూదనా చారి ఫోటోను ముద్రించకపోవడంతో ఇరు వర్గాల మధ్య రగడ మొదలైంది. ఉద్యమకారులు వర్సెస్ పార్టీ ఫిరాయింపుదారులుగా బీఆర్ఎస్ క్యాడర్ విడిపోయి..పార్టీ కార్యక్రమాలను చేపడుతుంటే..ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పీకల్లోతుల్లో వ్యతిరేకత ఉన్న ప్రజలను బీఆర్ఎస్ పార్టీ వైపు మళ్లించి..2028లో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా విజయ దుందుభి మోగించాలని ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు ప్రణాళికలు చేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే..భూపాలపల్లి నియోజకవర్గంలో వర్గ పోరుతో క్యాడర్ అంతా సతమతమవుతుంది. దీంతో కాంగ్రెస్ పై వ్యతిరేకత ఉన్న ప్రజలు బీఆర్ఎస్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వైపు ఉండాలా..? మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి వైపు ఉండాలా..? అనే కోణంలో తేల్చుకోలేకపోతున్నారు. బీసీ నేత అయినం దుకే సిరికొండ మధుసూదనా చారి ఫోటోను ఫ్లెక్సీలో ముద్రించ లేదని, బీఆర్ఎస్ పార్టీలోని ఉద్యమకారులతో పాటు బీసీ సమాజమంతా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో త్వరలోనే సిరికొండ మధుసూదనాచారి అనుచరులు మొగుళ్ళపల్లి లో మరో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సిరికొండ మధుసూదనా చారి సన్నిహితుడు సలాలి సమాధానం విలేకరులకు తెలిపాడు.

వనమంతా జనం..... వన దుర్గమ్మకు నీరాజనం

-వన దుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం..

-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు

-మంజీరాలోపుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం

పాపన్నపేట, నవంబర్ 01:(తెలంగాణ పత్రిక)





ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామని పించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు మరికొందరు భక్తులు తలానీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

తోటి క్రీడాకారుడి జ్ఞాపకార్థం ఉచిత గుండె వైద్య శిబిరం

-క్రీడాకారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ.. ఉచితంగా ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు

-గుండె సంబంధిత సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి: డా. ఊర రామమూర్తి యాదవ్



సూర్యాపేట జిల్లా, నవంబర్ 01 , తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి :


తోటి షటిల్ క్రీడాకారుడు వెలుగు కర్ణాకర్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం సహచర క్రీడాకారులను తీవ్ర విషాదానికి గురిచేసింది. ఇలాంటి విషాద ఘటనలు మరే క్రీడాకారుడి కుటుంబంలోనూ చోటుచేసుకోకూడదనే మానవీయ సంకల్పంతో గాయత్రి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డా. ఊర రామమూర్తి యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. క్రీడాకారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్వీ ఆసుపత్రిలో షటిల్ క్రీడాకారుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి షటిల్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డా. ఊర రామమూర్తి యాదవ్ ఆధ్వర్యంలో క్రీడాకారులందరికీ ఉచితంగా ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు నిర్వహించారు. గుండె వైద్య నిపుణులు డా. అలక ప్రేమ్ కుమార్ క్రీడాకారులను పరీక్షించి, వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా డా. ఊర రామమూర్తి యాదవ్ మాట్లాడుతూ.. నిత్యం తమతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపిన తోటి క్రీడాకారుడిని కోల్పోవడం ఎంతో బాధ కలిగించిందన్నారు. ఆ విషాదం నుంచి పుట్టిన ఆలోచనే ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రేరణగా నిలిచిందని తెలిపారు. క్రీడలతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన ఆర్వీ ఆసుపత్రి నిర్వాహకులు, గుండె వైద్య నిపుణులు డా. అలక ప్రేమ్ కుమార్‌కు డా. ఊర రామమూర్తి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తోటి క్రీడాకారుడి మృతి నేపథ్యంలో ఇతర క్రీడాకారుల ప్రాణాల పట్ల బాధ్యతతో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డా. ఊర రామమూర్తి యాదవ్ సేవలను పలువురు అభినందించారు. క్రీడాకారుల ఆరోగ్య భద్రతకు ఆయన చూపిన చొరవను కొనియాడారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు చివరి తేదీ నవంబర్ 6

-అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోండి : అడ్వకేట్ సయ్యద్ మెహ్రాజ్ విజ్ఞప్తి

హైదరాబాద్ (జూబ్లీ హిల్స్ తెలంగాణ పత్రిక) :



2027లో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం హైదరా బాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని న్యాయవాది సయ్యద్ మెహ్రాజ్ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనేందుకు, అర్హులైన గ్రాడ్యుయేట్లం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నవంబర్ 6, 2026 చివరి తేదీలోగా తమ ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. నమోదు కోసం కావలసిన పత్రాలు: ఏదైనా గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా డిప్లొమా సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటో. అర్హులైన గ్రాడ్యుయేట్లు అధికారిక ఓటరు నమోదు పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించి సహాయం, మరిన్ని వివరాల కోసం దరఖాస్తుదారులు తనతో సంప్రదించాలని అడ్వకేట్ సయ్యద్ మెహ్రాజ్‌ను అన్నారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవడానికి, అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ నిర్దేశించిన గడువులోగా తమ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోవాలని న్యాయవాది సయ్యద్ మెహ్రాజ్ మరోసారి విజ్ఞప్తి చేశారు.

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ నూతన కమిటీ ఎన్నిక.. చైర్మన్‌గా కోడెల నరేష్



మంగపేట, నవంబర్ 1 (తెలంగాణ పత్రిక):

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ట్రస్ట్ చైర్మన్‌గా కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శులుగా మునిగల రాకేష్, బండపెల్లి రవి గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పుల్లంశెట్టి అజయ్ కుమార్, కస్ప ముకుందం, యర్రంగారి వీరన్ కుమార్, గంగుల చంటి, కార్యదర్శులుగా పున్నెం భాస్కర్, గోలి నరేష్, నిమ్మల నరేష్, కోశాధికారులుగా ముప్పారపు రాజు కుమార్, లిక్కి రమేష్, నూతులకంటి ఈశ్వర్ చందు, ప్రచార కార్యదర్శులుగా గగ్గూరి మహేష్, మహ్మద్ ఖాజా, మామిల్ల నాగరాజు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా కోలగట్ల నరేష్ రెడ్డి, చాద మల్లయ్య, ఎం.డి. గఫార్ ఖాన్, కళ్లెబోయిన సురేష్, సిద్ధంశెట్టి కనకారావు, కోమరిగిరి కేశవరావు, ఇప్పాల నరేష్, ముప్ప మోహన్ రెడ్డి, సయ్యద్ బాబా, కార్యవర్గ సభ్యులుగా వడ్లకొండ నాగేందర్, సాంబశివరావు, నాని, లోహిత్, శ్రావణ్, సిద్ధు, పానెం నర్సింహారావు, ఎర్రావుల కృష్ణ, ఇంతియాజ్, అప్రోజ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ట్రస్ట్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సభ్యులు ఆకాంక్షించారు.ం

ఉపాధ్యాయునికి వాకర్స్ అసోసియేషన్ ఘన సన్మానం



కరీంనగర్ నవంబర్ 1 తెలంగాణ పత్రిక

అల్మాపూర్ వర్కర్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు బి ఓదెలు కుమారును ఘనంగా సన్మానించారు. ఆదివారం వర్కర్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో గతవారం ఢిల్లీలో వరల్డ్ సమ్మేటివ్ స్కూల్ లీడర్షిప్ అవార్డును అందుకున్న సందర్భంగా ఇందుర్తి పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఓదెలు కుమార్ ను వాకింగ్ అనంతరం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఓదెలు కుమార్ మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు మాధవరెడ్డి, జనార్దన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, రామారావు, ఉపసర్పంచ్, మాజీ జెడ్పిటిసి,, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

-మాడ్గులపల్లి మండల కేంద్రములో ఎర్ర బండ్లతో ర్యాలీ.

మాడ్గులపల్లి//నల్గొండ//నవంబర్ 1:(తెలంగాణ పత్రిక):-




రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మాడ్గులపల్లి మండల కేంద్రములో ఆదివారం ఎర్రబండ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో మొట్టమొదటి సారిగా అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 36వ రైతు సంఘం జాతీయ మహాసభలు 2026 నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో జరుగుతున్నాయన్నారు.నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన మరియు నల్లగొండ ఎన్జీ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మహాసభలకు దేశ నలుమూలల నుండి 1500 మంది కాకలుతీరిన రైతు ఉద్యమ నేతలు ప్రతినిధులుగా వస్తున్నారని తెలిపారు. ఈ సభలో ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే రైతు సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్స్, సెమినార్స్‌లలో వ్యవసాయ శాస్త్రవేత్తలతోపాటు వ్యవసాయరంగంపై అవగాహన కలిగిన అనేక మంది మేధావులు పాల్గొంటారు. ఇటీవల అమెరికా – భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ స్వాతంత్రాన్ని, సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నది. దీనికి వ్యతిరేకంగా వ్యవసాయరంగం రక్షణ కోసం ఎఐకెయస్ నిరంతర ఉద్యమాలను కొనసాగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు జరిగిన సమరశీల పోరాటంలో ఎఐకెయస్ కీలక పాత్ర పోషించింది. ఢిల్లీ రైతు ఉద్యమాన్ని విరమింపచేసే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య పోరాటాలు నడుపుతున్నది. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ ప్రయివేటీకరణకు, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాటాలను ఎఐకెయస్ చేస్తున్నది. రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం పార్లమెంటులో చేయాలని పోరాడుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో బీడుభూములకు సాగునీరందించే ప్రాజెక్టుల కోసం, పోడు భూములకు పట్టాలు, కౌలు రైతులకు న్యాయం చేయాలని, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరఫరా, నేటికి రుణ మాఫీ అమలు కాని రైతులకు వెంటనే చేయాలని, పెండింగ్ రైతు భరోసా నిధులను ఇవ్వాలని, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రకటించిన వాగ్దానాల అమలుకై అనేక రకాల ఆందోళనలను చేస్తున్నాము. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించాలని కోరుతున్నాము. ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు ప్రాణప్రదమైన ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను త్వరగా పూర్తి చేయాలని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడ్ ప్రాంతాలకు సాగునీరందించాలని, మూసీ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో ఆధునీకరణ కోసం పలు రకాల ఆందోళనలను చేయడం జరుగుతుంది. మూసీనదిపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి కరువు కాటకాలలో నీటి నిల్వలు పెంచటానికి ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి కృషి చేస్తున్నది.అంతే కాకుండా జిల్లాలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే చిన్న నీటి పథకాల పూర్తికి రైతుసంఘం పోరాడుతున్నది. సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ఆధునీకరించి ప్రభుత్వమే నిర్వహించాలని వత్తిడి చేస్తున్నాము. సాగర్, మూసీ డ్యామ్‌లలో పేరుకుపోయిన పూడికను తొలగించుటకు సంఘం పోరాడుతున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుల్లెంల శ్రీకర్, దేవి రెడ్డి మల్లారెడ్డి, బూపతి రెడ్డి, నారాయణ రెడ్డి, జూకూరి నాగయ్య, చారి, పతాని శ్రీను, మేడం రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

- జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్

ఖమ్మం ప్రతిని ధి అక్టోబర్ 1 (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ఆదేశాల ప్రకారం జిల్లాలోని రైస్ మిల్లర్లు, హోల్ సేల్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారులు, విక్రయ కేంద్రాలు బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే విక్రయించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బ్యాగ్ ప్యాక్ బియ్యానికి కిలోకు గరిష్ట ధరలు బిపిటి, కెఎన్ఎం కిలో రూ. 66, ఆర్ఎన్ఆర్ తెలంగాణ సోనా కిలో రూ. 74, హెచ్ఎంటి, జెఎస్ఆర్ కిలో రూ. 79గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధరల వివరాలతో కూడిన ప్రభుత్వ బ్యానర్ ను రైస్ మిల్లర్లు, హోల్ సేల్, రిటైల్ వ్యాపారులు, విక్రయ కేంద్రాల వద్ద వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల అధికారి పట్టణంలోని బియ్యం విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరలకే బియ్యాన్ని విక్రయించాలని, ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని విక్రయదారులను హెచ్చరించారు. ధరల పట్టిక ప్రదర్శనలో లేదా నిర్ణయించిన ధరల అమలులో ఉల్లంఘనలు గుర్తిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వినియోగదారులు ఎవరైనా నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తే, ఆ విషయాన్ని వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం, ఖమ్మం దృష్టికి తీసుకురావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వైన్స్ పర్మిట్ రూములపై ఎక్సైజ్ శాఖ సమగ్ర విచారణ చేపట్టాలి

-బార్లను మరిపిస్తున్న వైన్స్ పర్మిట్ రూములు

-పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు :

కుతాడి శివరాజ్

కరీంనగర్ జిల్లా నవంబర్ 1 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రజా ఆరోగ్య సమస్యలపై తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో వైన్స్ షాపులకు అనుబంధంగా కొనసాగుతున్న పర్మిట్ రూంలో బార్లను మరిపించేలా మారుతున్నాయని కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు వినియోగం జరుగుతున్నాయని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు వైన్స్ షాపులకు అనుమతులు ఇచ్చే సమయంలో విధించే నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా లేదా అనే విషయాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు పరిశీలించాల్సిన బాధ్యత ఉంది అయితే కొన్ని ప్రాంతాల్లో పర్మిట్ రూముల నిర్వహణపై తగిన పర్యవేక్షణ లేదని కుతాటి శివరాజ్ విమర్శించారు పర్మిట్ రూముల పేరుతో బార్ల తరహాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా అనుమతించిన సమయాలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయా నిర్నిత నిబంధనను ఉల్లంఘిస్తున్నారా అనే అంశాలపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టాలని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వైన్స్ పర్మిట్ రూములపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు అనుమతులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పరిమిట్ రూములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణీత సమయాలకు మించి మద్యం విక్రయాలు జరగకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలని పర్మిట్ రూముల నిర్వహణలో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా నిర్వహిస్తున్న మద్యం కేంద్రాలపై ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే స్పందించాలని ప్రభుత్వ ఆదాయమే లక్ష్యంగా కాకుండా ప్రజల ఆరోగ్యం కుటుంబాల సంక్షేమం యువత భవిష్యత్తును కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని డిమాండ్ చేశారు మద్యం దుకాణాల నిర్వహణపై ఎక్సైజ్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని వైన్స్ పర్మిట్ రూముల వ్యవహారంలో అధికారులు ఇప్పటికైనా మేలుకొని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు ప్రజా సమస్యలపై పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముగురం మిరియా, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పెద్దల చంద్రకాంత్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య, వరంగల్ జిల్లా ఇన్చార్జి ముత్యం అశోక్ రెడ్డి, కొమురయ్య ముదిరాజ్, వినోద్ కుమార్,రంగారావు తదితరులు పాల్గొన్నారు

మహాత్మా జ్యోతిరావు పూలే విదేశీ విద్యానిధి పథకానికి చంద్రాయన్‌పల్లి విద్యార్థి ఎంపిక

-అమెరికాలో ఎంఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న బోదాసు శివకుమార్‌కు రూ.23 లక్షల స్కాలర్‌షిప్

తెలంగాణ పత్రిక చారకొండ: నవంబర్ 1

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన బోదాసు నరసింహం కుమారుడు బోదాసు శివకుమార్ అరుదైన ఘనత సాధించారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం అందించే మహాత్మా జ్యోతిరావు పూలే విదేశీ విద్యానిధి పథకం కింద రూ.23 లక్షల స్కాలర్‌షిప్ మంజూరైంది.శివకుమార్ 2025లో అమెరికాలోని అర్కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీలో ఎంఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశం పొంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలకు ప్రత్యేక విదేశీ విద్యా పథకాలను అమలు చేస్తోంది. ఎస్సీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, బీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిరావు పూలే విదేశీ విద్యానిధి, మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక విదేశీ విద్యానిధి పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది.ఈ పథకానికి సంబంధించి నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో బోదాసు శివకుమార్ 82 శాతం మార్కులు సాధించి మహాత్మా జ్యోతిరావు పూలే విదేశీ విద్యానిధి పథకానికి ఎంపికయ్యారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఉన్నత విద్య కోసం రూ.23 లక్షల ఆర్థిక సహాయం అందించనుంది.సాధారణ గ్రామీణ కుటుంబం నుంచి వచ్చి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక విద్యానిధి పథకానికి ఎంపిక కావడం చంద్రాయన్‌పల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని శివకుమార్ నిరూపించారని గ్రామస్తులు అభిప్రాయ పడ్డారు. ఆయన విజయంతో గ్రామంలోని విద్యార్థులకు, యువతకు స్ఫూర్తి లభించనుందని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శివకుమార్ తల్లిదం డ్రులు, కుటుంబ సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్ చిలికేశ్వరం శంకర్, ఉప సర్పంచ్ దేరంగుల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ బాధగోని సాంబయ్య గౌడ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. శివకుమార్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ప్రేమ పేరుతో యువతుల జీవితాలతో చెలగాటం.. కుల వివక్ష దాడులు సహించం!

-శాతపురం బాధిత యువతికి న్యాయం చేయాలి

-పాలకుర్తి మండలంలో కుల దురహంకార ఘటనలపై సమగ్ర విచారణ జరపాలి

-పోలీసు యంత్రాంగం రాజకీయ, కుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేయాలి

-సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య

పాలకుర్తి, నవంబర్ 1(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలంలో ప్రేమ పేరుతో దళిత, బహుజన యువతులను మోసం చేయడం, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలను వేధించడం, కులం పేరుతో దాడులకు పాల్పడటం వంటి ఘటనలు ఆందోళనకరంగా మారాయని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. శాతపురం గ్రామంలో నాలుగేళ్లపాటు ప్రేమించి వివాహం చేసుకున్న దళిత యువతిని గర్భవతిని చేసి ప్రస్తుతం భర్త ముఖం చాటేయడం అత్యంత బాధాకరమన్నారు. బాధిత యువతికి తక్షణ న్యాయం చేయాలని, ఆమెకు రక్షణ కల్పించి నిందితుడిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి ప్రాంతం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కలిగిన పోరుగడ్డ అని, అలాంటి ప్రాంతంలో నేటికీ కుల వివక్ష, కుల ఆధిపత్యం, సామాజిక అవమానాలు కొనసాగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గూడూరు, తొర్రూరు, శాతపురం, కోతులబాధ, బమ్మెర, చెన్నూరు, మంచుప్పుల గ్రామాల్లో వెలుగుచూసిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతిని కులం పేరుతో వదిలించుకోవాలని చూడటం, కుటుంబ సభ్యులు లేదా కులపెద్దల ఒత్తిళ్లకు లొంగి బాధ్యతల నుంచి తప్పించుకోవడం వ్యక్తిగత వ్యవహారంగా చూడలేమన్నారు. ప్రేమ పేరుతో యువతులను వంచించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం రక్షణ కల్పించాలని కోరారు. చెన్నూరు గ్రామంలో బాలికను, ఆమె తల్లిని చెట్టుకు కట్టేసి కళ్లలో కారం చల్లి కొట్టినట్లు వచ్చిన ఆరోపణలు, కోతులబాధలో కులాంతర వివాహం చేసుకున్న యువకుడిపై దాడి, బమ్మెరలో యువకుడి తండ్రిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కొట్టినట్లు వచ్చిన ఆరోపణలు, మంచుప్పులలో ఎస్సీ యువకులపై దాడి ఘటనలపై అధికారులు సమగ్ర విచారణ జరపాలన్నారు. కులం, రాజకీయ పలుకుబడి ఆధారంగా కాకుండా బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాల్సిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు బాధితులకు అండగా నిలవాల్సింది పోయి కొన్నిచోట్ల రాజీ ప్రయత్నాలకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వస్తున్నాయని అన్నారు. దాడులకు పాల్పడిన వారిని కాపాడేందుకు ప్రయత్నించడం, బాధిత కుటుంబాలపై ఒత్తిడి తేవడం, కేసులను నీరుగార్చడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమన్నారు. పోలీసు




అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలని కోరారు. కులాంతర వివాహాలు చేసుకునే యువతీ యువకుల రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛను గౌరవించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. మహిళల సమ్మతి, గౌరవం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రేమ పేరుతో మోసం చేసినా, కులం పేరుతో వేధించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ డిమాండ్లు:

1. శాతపురం బాధిత యువతికి తక్షణ న్యాయం చేయాలి. ఆమెకు అవసరమైన రక్షణ, న్యాయసహాయం కల్పించాలి.
2. మండలంలో గతంలో జరిగిన కుల వివక్ష, దాడులు, కులాంతర వివాహాలపై వేధింపుల ఘటనలపై సమగ్ర విచారణ జరపాలి.
3. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వర్తించే ఘటనల్లో చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి.
4. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు పోలీసు రక్షణ కల్పించాలి.
5. బాధితులను రాజీల పేరుతో బెదిరించే, ఒత్తిడికి గురిచేసే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.
6. మహిళలు, దళితులు, బహుజనులపై కుల వివక్ష, దాడులను అరికట్టేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

పాలకుర్తి పోరాట వారసత్వం కుల ఆధిపత్యానికి తలొగ్గేది కాదని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సాగిన చరిత్రకు ప్రతీక అని సాంబయ్య పేర్కొన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బాధిత యువతులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

కంకర వేసి వదిలేశారు.. బీటీ రోడ్డు ఎప్పుడయ్యే



-రూ. 1.96 కోట్లతో ప్రారంభించిన రోడ్డు పనులు అసంపూర్తి

-రాకపోకలకు రైతుల అవస్థలు

తెలంగాణ పత్రిక ఓదెల నవంబర్ 01

కొమిర నుంచి ఓదెల మల్లికార్జున ఆలయం వరకు



బీటీ రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందోనని రైతులు, స్థానికులు ఎదురుచూస్తున్నారు. కొమిర గ్రామం నుంచి ఓదెల మల్లికార్జున ఆలయం వరకు రూ.1.96 కోట్ల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2025 జనవరి 25న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రారంభంలో పనులు కొంతమేర పురోగతి సాధించినప్పటికీ, ప్రస్తుతం కంకర వేసి వదిలేయడంతో రోడ్డు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై కంకర మాత్రమే ఉండటంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు, పంటలను తరలించే సమయంలో అవస్థలు పడుతున్నారు. కంకర రోడ్డుపై ప్రయాణించడం ప్రమాదకరంగా మారిందని వాహనదారులు చెబుతున్నారు. రూ. 1.96 కోట్ల నిధులతో ప్రారంభించిన రోడ్డు పనులు పూర్తికాకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులు ప్రారంభించడం మాత్రమే కాకుండా వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించాలి!

సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, కంకర వేసి వదిలేసిన రోడ్డుపై వెంటనే బీటీ పనులు చేపట్టాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించి నిధుల వినియోగం, పనులు త్వరగా చేయాలని కోరుతున్నారు


రేడియల్ రోడ్డు నిర్మాణ పనులపై సీఎస్ క్షేత్రస్థాయి పరిశీలన

-పనుల పురోగతి, భూసేకరణపై అధికారులతో సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

-నిర్దేశిత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో చేపడుతున్న రేడియల్ రోడ్డు నిర్మాణ పనులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలోని హైతాబాద్ గ్రామ పరిధిలో కొనసాగుతున్న రేడియల్ రోడ్డు పనులను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి, పురోగతి, భూసేకరణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎస్.. రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఆరా తీశారు. పనుల్లో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో నిర్మాణ పనుల వివరాలను పరిశీలిస్తూ, పనుల నిర్వహణలో



ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో టీజీఐఐసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. శశాంక, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్వరాజ్ హైమద్, చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి, షాబాద్ తహసీల్దార్ అన్వర్, డిప్యూటీ తహసీల్దార్ రవి కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



రాయికల్ మండల నవంబర్ 01(తెలంగాణ పత్రిక):

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపెల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న బెజ్జంకి హరికృష్ణను పీఆర్టియు టిఎస్ రాయికల్ మండల శాఖ ఆదివారం ఘనంగా సన్మానించింది. ప్రాథమిక స్థాయిలో విద్య ను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎఫ్ఎల్ఎన్ విభాగంలో సేవలు అందించిన హరికృష్ణకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందకున్న సందర్భంగా పీఆర్టియు సన్మానించింది . ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగారాజం, దొంతి సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యక్షులు సిలివేరు రమేష్, కార్యదర్శి ఏలేటి ప్రతాప్, ఉసకోల రాము లు పాల్గొన్నారు.

పీఎం గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా రోడ్లు మంజూర్ ఇప్పించాలని ఎంపీ అరవింద్ కు వినతిపత్రం



బీరుపూర్, నవంబర్ 1(తెలంగాణ పత్రిక):


జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని కండ్లపల్లి నుండి మంగేళ పెద్దమ్మ గుడి వరకు మరియు పెద్దమ్మ గుడి మంగేళ నుండి రంగసాగర్ వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో భాగంగా రోడ్డు మంజూరు ఇప్పించాలని నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ ను బోగ శ్రావణి నాయకత్వంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్, బీర్ పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య బీజేపీ జిల్లా కార్యదర్శి పాత రమేష్ బీజేపీ నాయకులు మంగేళ కండ్లపల్లి రంగసాగర్ రైతులు పాల్గొన్నారు.

పుష్పాలంకరణ వేడుకకు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



వెంకటాపురం. (నూగురు)నవంబర్ :01 తెలంగాణ పత్రిక ::

వెంకటాపురం మండలంలోని విజయపురి కాలనీ గ్రామం లోని పుష్పాలంకరణ వేడుకకు హాజరై న భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి రాంప్రసాద్. మానే రామకృష్ణ. గొడవర్తి నరసింహమూర్తి. బోదే బోయిన బుచ్చయ్య. బిఆర్ఎస్ పార్టీ తరఫున ముఖ్య అతిథులుగా పాల్గొని సురవీడు గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాదం సుధాకర్ శ్రీమతి వెంకటరమణ దంపతుల ముద్దుల కూతురు అంజన సాత్విక కి అక్షింతలు వేసి ఆశీర్వదించిన నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంప రాంబాబు, వాజేడు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, చర్ల అధ్యక్షులు తాతారావు, సీనియర్ నాయకులు ముడుంబ శ్రీనివాస్, బిర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి డర్ర దామోదర్, ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, సురవీడు సర్పంచ్ ఇర్ప మురళి, మాజీ సర్పంచ్ గంగ, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చెరుకూరి సతీష్, బట్ట నాగేంద్ర, మంచర్ల నాగేశ్వరరావు, సుధాకర్,తిరుపతి, ప్రసాదు, సాయి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ ఆరోగ్య మిషన్ కింద వైద్యాధికారులు, వైద్య నిపుణుల పోస్టుల భర్తీకి

-అర్హులైన అభ్యర్థులు వాల్క్ ఇంటర్వ్యూకు హాజరుకావాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద తాత్కాలిక ఒప్పంద ప్రాతిపదికన ఒక వైద్యాధికారి, తొమ్మిది మంది వైద్య నిపుణుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తుమందుల వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, మానసిక వైద్య నిపుణులు, వైద్యాధికారి పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఖాళీల వివరాలు:

మత్తుమందుల వైద్య నిపుణులు -- 2 పోస్టులు.
వైద్యాధికారి -- 1 పోస్టు.
3.స్త్రీ వైద్య నిపుణులు3 పోస్టులు.
చిన్నపిల్లల వైద్య నిపుణులు -- 1 పోస్టు.
చిన్నపిల్లల వైద్య నిపుణులు / వైద్యాధికారులు --2 పోస్టులు.
మానసికవైద్యనిపుణులు పోస్టు.

వేతన వివరాలు:

వైద్య వైద్యాధికారి పోస్టుకు నెలకు రూ.52,000.
వైద్య నిపుణుల పోస్టులకు నెలకు రూ.1,00,000.
ఇంటర్వ్యూ జరిగే వివరాలు
తేదీ: 04-11-2026
సమయం: ఉదయం 10:30 గంటలకు.
వేదిక: గది నంబర్ 105, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కామారెడ్డి.
అభ్యర్థులు సంబంధిత విద్యార్హత ధ్రువపత్రాలు, తెలంగాణ వైద్య మండలి నమోదు ధ్రువపత్రం, ఇతర అవసరమైన ధ్రువపత్రాల అసలు ప్రతులతో పాటు, అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు పత్రాన్ని పూర్తిచేసి ఇంటర్వ్యూకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.
దరఖాస్తు రుసుము కింద రూ.500ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, కామారెడ్డి పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

దరఖాస్తు పత్రం డౌన్‌లోడ్ చేసుకునే వెబ్‌సైట్:

www.kamareddy.telangana.gov.in

మరిన్ని వివరాల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మున్సిపల్ ఎలక్షన్లో కూటమి ప్రభుత్వం ఖూనీ

-ప్రశ్నించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు

కామారెడ్డి, నవంబర్ 1 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మున్సిపల్ ఎలక్షన్లలో కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేక భయంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై నాయకులపై దాడులకు ప్రవరిస్తోందని అటు పోలింగ్ బూతుల గురించి వెళ్లకుండా పోలింగ్ ఏజెంట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను లోపలికి రాకుండా బయట నుంచి ఓట్లకు రిగింగ్ చేస్తూ అనేక దాడులను చేయడానికి వివిధ రాష్ట్రాల ప్రజలు అందరూ చూస్తున్నారని రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి చెబుతారని ప్రశాంతంగా జరగవలసిన ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఎక్కడ గెలుస్తుందని భయంతో వారిపై దాడులకు చేస్తూ టిడిపి కార్యకర్తలు నాయకులు ఇలా చేయడం ప్రజాస్వామ్యంలో దారుణమని ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు మంచి బుద్ధి చెప్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు అన్నారు.

పారిశుధ్య కార్మికులకు స్వెటర్ల పంపిణీ

-ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్

కల్వకుర్తి నవంబర్. 1 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో అంకిత్ జ్ఞానీ మొదటి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దుబ్బ ఎల్లమ్మ గణేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు స్వెటర్ల (గరంకోట్లు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్మికులకు స్వెటర్లను అందజేశారు. న్నారి మొదటి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పాలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా తలకొండపల్లి మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్ హాజరై కార్మికులకు స్వెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ వెంకటేష్, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయకుమార్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ముజిబుర్ రెహమాన్, విలేకరి విష్ణువర్ధన్ యాదవ్, వార్డు సభ్యులు వట్టేల శేఖర్, దుబ్బ ఎల్లమ్మ, దుళ్ల శ్రీశైలం, గౌడ సంఘం అధ్యక్షులు రాఘవేందర్, సుదర్శన్, సుల్తాన్, సతీష్ సాయి, పెట్టయ్య, రవి, అంజయ్య తదితరులు పాల్గొని చిన్నారి అంకిత్ జ్ఞానీని ఆశీర్వదించారు.

ప్రేమ ముసుగులో మోసం.. కులం చాటున దాడి!

-పాలకుర్తిలో వరుస ఘటనలతో దళిత, బహుజన యువతుల బతుకులు బుగ్గి

-ప్రేమించి పెళ్లి చేసుకొని.. గర్భవతిని చేసి ముఖం చాటేస్తున్న ఘరానా ప్రేమికులు!

-కులాంతర ప్రేమ వివాహాలపై దాడులు.. బాధితులకు అండగా నిలవని వ్యవస్థలు!

-ఫిర్యాదులు.. కేసులు.. రాజీలు.. అయినా మారని కుల వివక్ష!

పాలకుర్తి, నవంబర్ 1:

ఒకవైపు ప్రేమ పేరుతో పరిచయాలు.. మరోవైపు పెళ్లి చేసుకుంటామనే నమ్మకాలు.. ఇంకోవైపు శారీరక అవసరాలు తీరాక ముఖం చాటేసే మోసాలు! కులాంతర ప్రేమను అంగీకరించలేని కుటుంబాలు, కుల పెద్దల బెదిరింపులు.. బాధితుల పక్షాన నిలబడాల్సిన వ్యవస్థల్లోనూ వివక్షపూరిత వైఖరిపై ఆరోపణలు! వెరసి పాలకుర్తి మండలంలో దళిత, బహుజన యువతుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఒకప్పుడు భూస్వామ్య పెత్తందారీతనానికి, కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటాలకు వేదికగా నిలిచిన పాలకుర్తి ప్రాంతంలో నేడు కుల వివక్ష కొత్త రూపాల్లో బయటపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రేమ పేరుతో యువతులను వంచించడం నుంచి కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై దాడుల వరకు వరుస ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని ఘటనల్లో పోలీసులను ఆశ్రయించినా బాధితులకు పూర్తిస్థాయి న్యాయం అందుతోందా? కుల పెద్దలు, రాజకీయ నాయకుల జోక్యంతో కేసులు నీరుగారుతున్నాయా? బాధితుల తరఫున నిలవాల్సిన ప్రజాప్రతినిధులు మౌనం వహిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశమవుతున్నాయి.

నాలుగేళ్ల ప్రేమ.. ఐదు నెలల సంసారం.. ఇప్పుడు అన్యాయం!

మండలంలోని శాతపురం గ్రామంలో తాజాగా వెలుగులోకి వచ్చిన ఘటన ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. అదే గ్రామానికి చెందిన ఒక కాపు సామాజిక వర్గ యువకుడు, దళిత యువతితో గత నాలుగేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగించినట్లు సమాచారం. యువతి తనను పూర్తిగా నమ్మిందని, ఇద్దరూ కలిసి హైదరాబాద్‌లో ఐదు నెలల క్రితం వివాహం చేసుకొని ఒకే ఇంట్లో కాపురం పెట్టారని బాధితురాలి కథనం. ఈ క్రమంలో యువతి గర్భవతి అయినట్లు తెలుస్తోంది. దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన యువకుడు పండుగ అనంతరం తిరిగి వెళ్దామని చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి అందుబాటులోకి రాకపోవడంతో యువతి ఆందోళనకు గురైంది. తనను నమ్మించి పెళ్లి చేసుకున్న వ్యక్తి ఇప్పుడు ఎందుకు దూరంగా ఉంటున్నాడో అర్థంకాని పరిస్థితిలో భర్త ఇంటి ముందు న్యాయం కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. నాలుగేళ్ల పరిచయం.. పెళ్లి.. గర్భం.. ఆ తర్వాత నిర్లక్ష్యం! ఒక యువతి జీవితంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు స్థానికంగా చర్చకు దారితీశాయి. ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య తలెత్తిన కుటుంబ సమస్య మాత్రమేనా? లేక కులాంతర వివాహాన్ని అంగీకరించలేని సామాజిక ఒత్తిళ్ల ప్రభావమా? అన్నది తేలాల్సి ఉంది. బాధితురాలికి న్యాయం జరగాలంటే ఆమె వాదనతోపాటు వివాహానికి సంబంధించిన ఆధారాలు, యువకుడి వైఖరి, పోలీసుల స్పందన కూడా వెలుగులోకి రావాలి.

గత ఘటనలు మరవకముందే మరో ఉదంతం!

మండలంలోని గూడూరు గ్రామంలో గతంలో ప్రేమ పేరుతో యువతిని వంచించిన ఘటన తీవ్ర విషాదానికి దారితీసింది. ఆ యువతి ఒక మగబిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కులపెద్దలు, కుటుంబ సభ్యుల ఒత్తిళ్ల మధ్య ఆ యువకుడు భార్యను, కన్నబిడ్డను హత్య చేసినట్లు నమోదైన కేసులో నిందితుడికి రెండు జీవిత ఖైదు శిక్షలు పడినట్లు స్థానికంగా గుర్తుచేసుకుంటున్నారు. ఆ ఘటన సమాజాన్ని కుదిపేసింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి కులపెద్దల ఒత్తిడికి తలొగ్గి ఇంతటి దారుణానికి పాల్పడటం కులాధిపత్యం ఎంతటి ప్రమాదకర రూపం దాల్చగలదో తెలియజేసింది. అదే తరహాలో మండలంలోని తొర్రూరు ప్రాంతంలోనూ ప్రేమ పేరుతో మోసపోయినట్లు ఒక దళిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు సమాచారం. వరుసగా వెలుగుచూస్తున్న ఈ ఘటనలు యువతుల భద్రత, ప్రేమ సంబంధాల్లో బాధ్యత, కుల వివక్ష వంటి అంశాలపై తీవ్రమైన చర్చకు తావిస్తున్నాయి.

పోరుగడ్డలో మళ్లీ కులం కోరలు!

పాలకుర్తి పేరు వినగానే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర గుర్తుకొస్తుంది. భూస్వామ్య పెత్తందారీతనానికి వ్యతిరేకంగా పేదలు, కూలీలు, సామాన్య ప్రజలు తిరగబడిన గడ్డ ఇది. దొరల దౌర్జన్యాలకు ఎదురు నిలిచి సమానత్వం కోసం పోరాడిన చరిత్ర ఈ ప్రాంతానిది. అలాంటి పోరుగడ్డలోనే నేడు కులం పేరుతో దాడులు, అవమానాలు, వెలివేతలు, ప్రేమ వివాహాలపై వ్యతిరేకత వంటి ఘటనలు చోటుచేసుకోవడం విరుద్ధమైన పరిణామం. గత పదేళ్లుగా మండలంలోని పలు గ్రామాల్లో కుల వివక్షకు సంబంధించిన ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయనే విమర్శలున్నాయి. కోతులబాధ గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన యువకుడు కాపు సామాజిక వర్గానికి చెందిన యువతిని వివాహం చేసుకున్న నేపథ్యంలో అతడిని నమ్మించి గ్రామానికి పిలిపించి దాడి చేసినట్లు ఆరోపణలున్నాయి. బమ్మెర గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయంగా ప్రభావం కలిగిన నాయకుడి అనుచరులుగా చెప్పబడుతున్న కొందరు, ప్రేమ వివాహం చేసుకున్న రజక యువకుడి తండ్రిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వరుసగా మూడు రోజులపాటు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజాసంఘాలు ఆందోళనకు దిగడంతో చివరకు అతడిని విడిచిపెట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. చెన్నూరు గ్రామంలో డబ్బులు తీసుకెళ్లిందనే ఆరోపణతో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన బాలికను, ఆమె తల్లిని గ్రామ నడిబొడ్డున చెట్టుకు కట్టేసి, కళ్లలో కారం చల్లి కొట్టినట్లు వెలమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో మహిళలు, బాలికలపై అమానవీయంగా వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. మంచుప్పుల గ్రామంలో ఇటీవల దసరా సందర్భంగా బీసీ యువకులు ఎస్సీ యువకులపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. వేర్వేరు గ్రామాల్లో, వేర్వేరు సందర్భాల్లో జరిగిన ఈ ఘటనలన్నింటిలోనూ ఒక అంశం స్పష్టంగా కనిపిస్తోంది. కులం పేరుతో వ్యక్తుల స్వేచ్ఛను అడ్డుకోవడం, ప్రేమ వివాహాలను వ్యతిరేకించడం, బలహీన వర్గాలపై దౌర్జన్యాలకు పాల్పడటం వంటి ధోరణులు ఇంకా కొనసాగుతున్నాయనే ఆందోళన.

కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారా?

కుల వివక్ష, దాడులు, బెదిరింపులు, ప్రేమ పేరుతో మోసాలకు సంబంధించి బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు అందినప్పుడు కేసులు నమోదు చేయడం వరకే పరిమితమవుతున్నారా? బాధితులకు రక్షణ కల్పించడం, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం వంటి అంశాల్లో నిర్లక్ష్యం జరుగుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బాధితుల ఫిర్యాదుల విషయంలో చట్టప్రకారం వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కుల దాడులు, కులపరమైన అవమానాలు, సామాజిక బహిష్కరణ వంటి అంశాల్లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నిబంధనలను అమలు చేయాల్సి ఉంటుంది. బాధితులకు న్యాయసహాయం, రక్షణ, పరిహారం అందించాల్సిన బాధ్యత కూడా అధికార యంత్రాంగంపై ఉంది. కానీ స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం.. రాజకీయ పలుకుబడి, కుల బలం ఉన్నవారి విషయంలో పోలీసులు ఒక రకంగా, బలహీన వర్గాల బాధితుల విషయంలో మరో రకంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ ఆరోపణలపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

సెటిల్‌మెంట్ల చుట్టూ తిరుగుతున్న న్యాయం!

కుల వివక్ష ఘటనల్లో బాధితులకు న్యాయం చేయాల్సిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కొన్నిసార్లు రాజీ ప్రయత్నాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. బాధితులకు అండగా నిలవాల్సిన కొందరు నాయకులు రాజకీయ ప్రయోజనాలు, సామాజిక సమీకరణాల దృష్టితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఏదైనా ఘటన జరిగినప్పుడు ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, బహుజన సంఘాలు రంగంలోకి దిగితేనే కొంత కదలిక వస్తోందని స్థానికుల అభిప్రాయం. మరోవైపు బాధితులకు న్యాయం చేయాల్సిన వ్యవస్థల చుట్టూ కొందరు మధ్యవర్తులు, రాజీ ప్రయత్నాలు చేసే వ్యక్తులు తిరుగుతున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. కేసు నమోదు కాకముందే రాజీ చేయించడం, నమోదైన తర్వాత ఒత్తిళ్లతో వెనక్కి తగ్గించడం, బాధిత కుటుంబాలను భయపెట్టడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటే అవి న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. ముఖ్యంగా మహిళలు, దళితులు, బహుజనులకు సంబంధించిన ఫిర్యాదుల్లో ఇలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

కులం కంటే మనిషి ముఖ్యం కాదా?

ప్రేమించడం నేరం కాదు. కులాంతర వివాహం చేసుకోవడం తప్పు కాదు. ఒక వ్యక్తిని నమ్మించి వివాహం చేసుకొని తర్వాత బాధ్యతల నుంచి తప్పించుకోవడం, కులం పేరుతో బెదిరించడం, దాడులకు పాల్పడటం మాత్రం తీవ్రంగా పరిగణించాల్సిన అంశాలు. ప్రేమ పేరుతో యువతులను వంచించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో పరస్పర సమ్మతితో వివాహం చేసుకున్న యువతీ యువకులకు కుటుంబాల నుంచి, కుల సంఘాల నుంచి, గ్రామాల నుంచి ఎదురయ్యే బెదిరింపుల నుంచి రక్షణ కల్పించాలి. బాధితురాలి గౌరవం, భద్రత, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అధికారులు వ్యవహరించాలి. పాలకుర్తి పోరాట చరిత్ర కేవలం గతాన్ని గుర్తుచేసుకోవడానికి మాత్రమే కాదు. ఆ పోరాట స్ఫూర్తిని నేటి సమాజంలో కుల వివక్షకు వ్యతిరేకంగా నిలబెట్టడానికి కూడా ఉపయోగపడాలి. గూడూరు నుంచి తొర్రూరు వరకు.. శాతపురం నుంచి కోతులబాధ, బమ్మెర, చెన్నూరు, మంచుప్పుల వరకు వెలుగుచూస్తున్న ఘటనలు ఒక్కటే చెబుతున్నాయి. సమాజం ఆధునికత వైపు పరుగులు తీస్తున్నా కుల ఆధిపత్యపు సంకెళ్లు మాత్రం ఇంకా తెగిపోలేదని! అధికారులు ఇప్పటికైనా మేల్కొంటారా? బాధిత యువతులకు న్యాయం జరుగుతుందా? కులం పేరుతో దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక ఫిర్యాదులు, కేసులు, రాజీల మధ్య మరో బాధితురాలి జీవితం బలైపోయే వరకు ఎదురుచూస్తారా? పాలకుర్తి ప్రజలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, దళిత బహుజన సంఘాల నుంచి ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న ఇదే!

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ శంకుస్థాపన







(మొగుళ్ళపల్లి – నవంబర్ 1, తెలంగాణ పత్రిక)

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మండల పార్టీ నూతన కార్యాలయం ఆదివారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గండ్ర వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ... కార్యకర్తలే బీఆర్ఎస్‌కు అసలైన బలమని కొనియాడారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ కార్యాలయం ఒక కేంద్ర బిందువుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా పక్షాన పోరాటాలు ఉధృతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే ?గండ్ర వెంకటరమణరెడ్డి మీడియా, పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఆచరణ సాధ్యంకాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు అమలు చేయకుండా సాకులు చెబుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతులు, యువత, మహిళలు ప్రభుత్వ వైఖరితో విసిగిపోయారని, ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

భారీగా బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యూత్ లీడర్లు, కార్యకర్తలు

ఈ కార్యక్రమం సందర్భంగా మొగుళ్ళపల్లి టౌన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్లు, ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ విధానాలకు నిరసనగా ఆ పార్టీని వీడి భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, తగిన గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ రామస్వామి నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్గురి తిరుపతి రావు, మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు జిల్లా, మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఆమనగల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల నమోదు

కల్వకుర్తి నవంబర్. 1 తెలంగాణ పత్రిక





కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ ఆమనగల్ మండల ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క ఓటర్ నమోదు కార్యక్రమంలో పట్టబద్రులు పెద్ద ఎత్తున విచ్చేసి తమ ఓటు నమోదును చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వ కుర్తి ఎమ్మెల్సీ ఇంచార్జ్ రజిని సాయిచంద్ కౌన్సిలర్లు పాపిశెట్టి , రామన్నపుల్లారెడ్డి అనూష శ్రీశైలం, ఏన మల్ల రమేష్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు శ్రీను నాయ క్, సైదులు గౌడ్, విటాయిపల్లి రమేష్, జంతుక కిరణ్, గుజ్జరి గోపి, ప్రశాంత్ నాయక్, పంతు నాయక్, సాలెయ్య బండగల చందు అశ్విన్ కొమ్ము కిరణ్ కొప్పు మహేష్ శ్రీకాంత్ సురిగి మల్ల శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పొదుపు బ్యాంకు ఖాతా నుండి డబ్బులు ఖాళీ చేసిన బ్యాంక్ మేనేజర్

కామారెడ్డి ,నవంబర్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన మహిళ పొదుపు సంఘం సభ్యుల బ్యాంకు ఖాతాల నుండి వారికి తెలపకుండానే స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ ఖాతాలో ఉన్న డబ్బులు అన్నింటిని ఖాళీ చేయడంతో పొదుపు సంఘం సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మహిళా సంఘం సభ్యులు తమ ఖాతా నుండి డబ్బులు డ్రా చేసుకుందామని బ్యాంకుకు వెళ్ళగా ఖాతాలో డబ్బులు లేవని సిబ్బంది సమాధానం చెప్పడంతో తీవ్ర మనోవేదనకు గుర య్యారు. ఈ విషయమై ఏపీఎం శ్రీనివాసన్ మహిళా సభ్యులు తమ ఖాతా నుండి డబ్బులు కటయ్యాయని ప్రశ్నించగా మీ సంఘ సభ్యులు ఇద్దరు మండిబకా యలు కట్టాల్సి ఉన్నందున మీ ఖాతాల నుండి డ్రా చేసినట్టు ఉన్నారని ఆయన వివరించారని తెలిపారు. కాగా అప్పు తీసుకున్న వాళ్లను వదిలేసి నిజాయితీగా పొదుపు చేసుకుంటున్నా వారి ఖాతా నుండి డబ్బులు డ్రా చేయడం ఏంటి అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుకు బకాయి ఉన్న ఇద్దరు సు మారు 6, రుణాలు పొందినట్టు అట్టి డబ్బులు వారు చెల్లించడం లేదని ఏపిఎం తెలిపారు. నిరక్షరాశు లయిన ఒక వృద్ధ మహిళ తన పేరుట రెండు లక్షల రూపాయలు రుణం ఎవరో పొందారని తెలవడంతో తీవ్ర ఆవేదనకు గురైంది ఇప్పుడు ఆ డబ్బులు ఎవరు చెల్లించాలని ఆ మహిళ ప్రశ్నిస్తోంది. దోమకొండ లోని శ్రీనివాస గ్రామ సంఘంలోని మార్కండేయ స్వయం సహాయక సంఘం సభ్యులు తమ ఖాతాల నుండి డ్రా చేసిన 69 వేల రూపాయలను వెంటనే తమ ఖాతాలలో జమ చేయాలని లేనియెడల తాము జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తమకు తెలవకుండా తమ ఖాతాల నుండి డబ్బులు డ్రా చేసే అధికారం ఎవరికి లేదని అలాంటప్పుడు సైబర్ నేరగాళ్లకు ఈ బ్యాంక్ అధికారులకు తేడా ఏమిటని ఆ మహిళలు ఆగ్రహం వెళ్ళగకుతున్నారు. ఏపీఎం శ్రీనివాస్ నువ్వు వివరణ కోరగా వారం రోజుల్లో మీ డబ్బులు మీ ఖాతాల్లో జమ చేస్తామని సందడించారు. సారు చెప్పిన మాట ప్రకారం ఇంకా నాలుగు రోజులు వేచి ఉంటామని ఆ మహిళలు విలేకరులకు తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ శ్రేణుల వలసలు

–కేసీఆర్ సంక్షేమ పాలనకు ప్రజల నుంచి మళ్లీ ఆదరణ లభిస్తోంది మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)

షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరుతోంది. ఫరూఖ్‌నగర్ మండ లం చించోడ్ గ్రామం, పటేల్ కుంట తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గౌస్ ఖాన్, లచ్చు నాయక్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగిందని అన్నారు. రైతులకు, పేదలకు, అన్ని వర్గాల ప్రజలకు అమలైన సంక్షేమ పథకాలు ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. అందుకే ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో నాయకులు, కార్య కర్తలు సమష్టిగా పనిచేసి షాద్‌నగర్ నియోజ కవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లచ్చు నాయక్, శ్రీకాంత్, సంతోష్, ప్రవీణ్ కుమార్, నవీన్, గణేష్, రాజేష్, ప్రకాష్, చందర్ నాయక్, ప్రతాప్ నాయక్, సురేష్, కిషన్ నాయక్, నాగ చైతన్య, ధర్మ



నాయక్, శంకర్ నాయక్, నర్సింహ నాయక్, లక్ష్మణ్ నాయక్, గౌస్ ఖాన్, నవాబ్, ఖదీర్ భాయ్, సిరాజ్, అలీ, షోయబ్, సాయికుమార్ తదితరులు పార్టీలో చేరారు. అలాగే సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, మచ్చేందర్, స్థానిక మాజీ సర్పంచ్ దామో దర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాన్సువాడ ఎర్రమన్ను కుచ్చలో నాటు బాంబుల పేలుడు కలకలం

–ముగ్గురు పరిస్థితి ఆందోళన కరం

కామారెడ్డి, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబాన్సువాడ పట్టణం ఎర్రమన్ను కుచ్చ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. పందుల వేట కోసం మోపెడ్‌పై తరలిస్తున్న నాటు బాంబులు ఒక్కసారిగా పేలిపోయాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగ్గురు బాలికలు ఉన్నారు. గాయపడిన వారిలో వైశాలి(7), శ్రీదేవి (5) అంజలి (6),రాజు, లక్ష్మణ్, వెంకయ్య, రమేష్ లు ఉన్నారు.శ్రీదేవి, అంజలి, రమేష్ ల ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వారిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రి కి హుటాహుటిన తరలించారు. అసలేం జరిగింది ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం దాసరి లక్ష్మయ్య తన మోపెడ్‌లో పొలం వద్దకు పందుల వేటకు నాటు బాంబులు తీసుకెళ్తున్నాడు. ఇంటి వద్దనే ఒక బాంబును నేలకేసి కొట్టే ప్రయత్నం చేయగా, అది పేలి పక్కనే ఉన్న మిగతా బాంబులు కూడా పేలాయి. ఈ ఘటనలో లక్ష్మయ్యతో పాటు అక్కడున్న మరో ఆరుగురు చెల్లాచెదురయ్యారు. గాయపడిన వారిని స్థానికులు వెంటనే బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉన్న ముగ్గురిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న బాన్సువాడ పోలీసులు పరిశీలించారు. విచారణలో బాన్సువాడ చుట్టుపక్కల గ్రామాల్లో అడవి పందుల వేటకు రైతులు విచ్చలవిడిగా నాటు బాంబులు వాడుతున్నట్లు తేలింది. అంతేకాదు, పట్టణ శివారులోని గుట్టల్లో రాళ్లు పగలగొట్టే స్టోన్ క్రషర్ నో గుర్తించినట్లు స్థానికులు తెలిపారు.



కేంద్రమంత్రి కపిల్ దేవ్ అగర్వాల్ చే జాతీయ పురస్కారం అందుకున్న డాక్టర్ బాలు

-19 సంవత్సరాల నుండి రక్తదానంలో చేస్తున్న సేవలకు గుర్తింపు

-రాందాస్ అగర్వాల్ జన్ సేవా సమ్మాన్ పురస్కారం



కామారెడ్డి, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీ లో నిర్వహించిన జాతీయ సమావేశంలో శ్రీ రాందాస్ అగర్వాల్ జన్ సేవా సమ్మాన్ పురస్కారం 2026 నికి గాను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు ఉత్తరప్రదేశ్ వృత్తి విద్యా, నైపుణ్య అభివృద్ధి శాఖ మంత్రి కపిల్ దేవ్ అగర్వాల్,ఢిల్లీ బిజెపి ఏంఎల్ఏ తిలక్ రామ్ గుప్త,మరియు ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్,ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్ జాజు ల ద్వారా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి రక్తదాన కార్యక్రమాల ద్వారా 30 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం,తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం తక్కువ సమయంలో 7000 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను ఈ పురస్కారం అందుకున్నట్లు తెలియజేశారు.ఈ ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారానికి ఎంపిక చేయడానికి ఎంతగానో సహకరించిన గంజి రాజమౌళి గుప్త,ఉప్పల శ్రీనివాస్ గుప్త, సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు అనీల్ అగర్వాల్,జాతీయ కోశాధికారి దినేశ్ చాంద్ గుప్త,ఐవిఎఫ్ సెంట్రల్ కమిటీ సభ్యులు కక్కిరాల రమేశ్,నీల భైరయ్య లు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న షబ్బీర్ అలీ



కామారెడ్డి ,నవంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్లో కామారెడ్డి జిల్లా నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఆయన వెంట కామారెడ్డి జిల్లా నియోజకవర్గంలోని ఆయా మండలాలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నోబుల్ యూత్ అసోసియేషన్ రేగోడ్

-స్వామి వివేకానంద గారి విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా



రేగోడ్ తెలంగాణ పత్రిక నవంబర్ 1

జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ గేట్ ఆవరణలో భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించాం. విగ్రహాన్ని హైస్కూల్--పోలీస్ స్టేషన్ కూడలిలో ఏర్పాటు చేసే ఆలోచనపై గ్రామ పెద్దలతో చర్చించగా, రోడ్డు పనుల అనంతరం ఏర్పాటు చేసేందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ సర్పంచ్ గారికి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు, ప్రెస్ సభ్యులకు, యువతకు, గ్రామ పెద్దలకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.యువతకు స్ఫూర్తి... రాబోయే తరాలకు ఆదర్శం స్వామి వివేకానంద.

2 సంవత్సరాలుగా అనాధ వృద్ధులకు చేయూతనందిస్తున్న యువకుడు



కామారెడ్డి ,నవంబర్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో "రేపటి కోసం "అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలుగా అనాధ వృద్ధులకు నిత్యాసర సరుకులు పంపిణీ చేస్తూ నారు. అందులో భాగంగా ఆదివారం 26మంది వృద్ధులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమానికిగుజరాత్ వాస్తవ్యులు దోమకొండ టెలిఫోన్ బీడీ కంపెనీ సెంటర్ అసిస్టెంట్ మేనేజర్ భగత్ బాయ్, దంపతులు అక్షరాలా 3500 ముదువేల ఐదు వందల రూపాయలు ఇవ్వడం జరిగిందివారి గొప్ప హృదయనికీ వారి సేవ గుణానికి ఆ పుణ్య దంపతులకు వారికీ వారి కుటుంబనికీ ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని మేము ఆ వృద్ధుల తరపునుండి అలాగే మా "రేపటికోసం "గ్రూప్ తరపునుండి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని ఆ సంస్థ సభ్యులు గర్దాస్ బాల నర్స్ పేర్కొన్నారు.

ప్రయాణికులకు భయం కలిగిస్తున్న గ్రానైట్ లారీలు



కరీంనగర్ జిల్లా నవంబర్ 1 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ జిల్లాలో ప్రజలు ప్రయాణం చేయుటకు భయాందోళన చెందుతున్నారు ఎందుకంటే భారీ వాహనాలు లారీల ద్వారా గ్రానైట్ ట్రాన్స్పోర్ట్ మరియు డ్రైవర్ల డ్రైవింగ్ అజాగ్రత్త వల్ల ఇటీవల మానకొండూర్ చెరువు కట్టపై లారీ నుంచి భారీ గ్రానైట్ రాయి కిందపడి పెద్ద ప్రమాదమే తప్పక తాజాగా నిన్న బాబుపేట వద్ద భారీ వాహనము ఇండికేటర్ లేకుండా గ్రానైట్ లారీ డ్రైవరు సడన్ బ్రేక్ వేయడంతో ఆర్టీసీ బస్సు ఆ లారిని ఢీకొని అందులోని ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు వరుస ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పర్యవేక్షణ కరువైందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు

ఉచిత ఫాస్ట్ ఫుడ్ తయారీ శిక్షణకు ఆహ్వానం : రవి ప్రసాద్

కరీంనగర్ జిల్లా నవంబర్ 1 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎస్బిఐ ఆర్ఎస్ఇటిఐ డైరెక్టర్ రవి ప్రసాద్ ఆధ్వర్యంలో స్వయంగా బిజినెస్ చేసుకునే అవకాశం కల్పించడం జరుగు తుందని తెలియపరిచినారు జిల్లాకు చెందిన గ్రామీణ యువతీ యువకులకు ఉచిత ఫాస్ట్ ఫుడ్ తయారీ శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ రవి ప్రసాద్ తెలిపారు ఇందులో పాల్గొనే వారికి సుమారు 19 సంవత్సరాలు పైబడిన మరియు 50 ఏళ్ల వయసు లోపు ఉన్న వారికి ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి, ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని చెప్పారు ఈ శిక్షణ ఈ నెల 10 వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభం అవుతుంది కావున నవంబర్ 9వ తేదీ లోపు జిల్లాలోని యువతి యువకులు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 1



సోమవారం కలెక్టరేట్లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.
కామారెడ్డిలో వసూల్ రాజా

మున్సిపల్ తో పాటు పోలీస్ కేసుల్లోనూ సెటిల్మెంట్లు!

కామారెడ్డి, నవంబర్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో వసూల్ రాజా అరాచకాలు రోజురోజుకూ శృతి మించుతున్నాయి. మున్సిపల్ వ్యవహారాల్లోనే కాకుండా పోలీస్ కేసుల్లోనూ సెటిల్మెంట్లు చేస్తూ జేబులు నింపుకోవడంతో పాటు క్రమంగా వసూళ్లకు పాల్పడుతూ దర్జాగా సెటిల్మెంట్లు చేస్తున్నాడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారుల అండదండలతో కొందరు మీడియా ప్రతినిధుల సహకారంతో రెచ్చిపోతున్నారన్న టాక్ కూడా వినిపిస్తోంది. ఫిర్యాదులు ఇప్పించి ఆపై అధికారులు, నాయకులు, మీడియా ప్రతినిధుల పేర్లు చెప్పి లక్షల్లో దండుకుంటున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కామారెడ్డి రూరల్ సర్కిల్ పరిధిలో ఇటీవల జరిగిన ఓ చోరీ కేసులో వసూల్ రాజా తీరు బట్టబయలైంది. చోరీ కేసులో నిందితుల వద్ద నుంచి డబ్బులు తీసుకుని విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు ప్రయత్నాలు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కేసు తీవ్రతను తగ్గించేందుకు, వార్తలు రాకుండా ఉండేందుకు కొంతమంది మీడియా ప్రతినిధులకు డబ్బులు ముట్టజెప్పి మేనేజ్ చేసినట్లు పట్టణంలో చర్చ జరుగుతోంది. బాధితులకు న్యాయం జరగాల్సి ఉండగా, మధ్యలో జోక్యం చేసుకుని ఇరువర్గాల మధ్య సెటిల్మెంట్ కుదిర్చి ఇరువైపులా వసూళ్లకు పాల్పడ్డాడనే విమర్శలు ఉన్నాయి.

తెలంగాణను తిరోగమనంలోకి నెట్టిన కాంగ్రెస్

- మూడేళ్ల పాలనలో అన్ని రంగాలు కుదేలు
- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం
- మాజీ ఎమ్మెల్యే చల్లా

అత్మకూరు, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక):





ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి సాంబారి సమ్మారావుతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు నెలకు రూ.2,500, రైతులకు రుణ మాఫీ, రైతుభరోసా వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు సాగు నీరు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ను విమర్శించడం, బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమీ లేదని ధ్వజమెత్తారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల వారీగా సమన్వయంతో పనిచేసి నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.

నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF)

-పేదల కష్టాల్లో అండగా నిలుస్తూనిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి

కల్వకుర్తి నవంబర్ 1 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం, వెల్జాల్ గ్రామానికి చెందిన లకు మల్ల రాములు, జూబేదాబేగం భర్త పేరు కీర్తిశేషులు మహమ్మద్ గౌస్(గాజుల) అనారోగ్యం వలన ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్ కి హాస్పిటల్ పేపర్స్ ఇవ్వడంతో కల్వకుర్తి శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి కి ఇవ్వడం జరిగింది. ఈరోజు ఎమ్మెల్యే సహకారంతో నిరుపేద కుటుంబాలకు చెందిన జుబేదా బేగం 15500 చెక్కును లకు మల్ల రాములు 14000 చెక్కును స్థానిక నాయకులు అందజేశారు... ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరవడం తో సంతోషకరమైన విషయం అని తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, ఆపద సమయంలో ఆర్థిక చేయూత అందించడం ఈ పథకం గొప్పతనం ఆని గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవ తీసుకొని లబ్ధిదారులకు సహకరించిన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు అజీజ్ నాయకులు పి అశోక్ బాబు, ఏ.వెంకట్ రెడ్డి, టి కృష్ణయ్య గౌడ్, లకు మల్ల మల్లేష్, వద్దే రాజు, పులి జాల విష్ణు, ఆఫ్తాబ్, ఏ కృష్ణయ్య గౌడ్, కే అంజయ్య, టి సుల్తాన్, తిక్కన్న, తదితరులు పాల్గొన్నారు...

పట్టభద్రుల ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత





-గోలి శ్రీనివాస్ రెడ్డి

-బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకోవాలి


-గోలి శ్రీనివాస్ రెడ్డిలి


కల్వకుర్తి నవంబర్ 1 తెలంగాణ పత్రిక

శ్రీ వెల్దండ మండలంలోని చౌదర్పల్లి, లింగారెడ్డి పల్లి,గ్రామ పంచాయతీలో మహబూబ్నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత అని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత, రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, యువతకు భరోసా, రైతులకు ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను పట్టభద్రులు ప్రశ్నించాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమయంలో ప్రజలు తమ ఓటు ద్వారా సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. పట్టభద్రులంతా చైతన్యవంతులై ప్రజా సమస్యలపై పోరాడే నాయకత్వానికి మద్దతుగా నిలవాలని, ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల దీ=నా పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమారు ,మాజీ ఎంపీటీసీ లు ఇస్లావత్ నాగులు నాయక్,జంగిలి జ్యోతి నిరంజన్,సింగిల్ విండో డైరెక్టర్ మొక్తల శేఖర్,మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి,బాలక్ష్మయ్య, అంజి నాయక్, సురేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,దీజ సెల్ అధ్యక్షులు నర్సింహా,గాజ సెల్ అధ్యక్షులు నాగయ్య, ఉప సర్పంచ్ లు ,మెండె కొండల్ యాదవ్,బాలయ్య గౌడ్,రాజీవ్,గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతయ్య, వార్డు సభ్యులు,సునీత ఆనంద్,బాలు, మల్లేష్,గోపాల్,అశోక్,నాయకులు డీలర్ వెంకటయ్య,అంజి మాస్టర్,అశోక్,బాబురావు,భాస్కర్, భరత్, శేఖర్ రెడ్డి,రాజు,ఒగ్గు వెంకటయ్య, నర్సింహా, రాజేందర్,ప్రవీణ్,గిరి, నర్సింహా,మల్లేష్ సెట్,భీమయ్య,ప్రభాకర్, మహేష్, రామచంద్ర య్య,శ్రీను,పోచయ్య,రాజేందర్ ప్రసాద్, అశోక్, రామాదాసు, సాయిలు, నాగయ్య, ఒగ్గు బాల రాజ్, శ్రీను, సైదయ్య, దశరత్, భాస్కర్, రవి, ప్రసాద్, బాలు నాయక్, నగేష్, బర్కం గణేష్, వెంకట్, తరుణ్, కృష్ణ, అర్జున్ భారత్, మధు, రమేష్, మహేష్, శివ, మహేష్, విజయ్ గౌడ్, మల్లేష్, శేఖర్, జంగయ్య, వెంకటయ్య, రామస్వామి, నిరంజన్, నరయ్య,స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఫోటో, వీడియో షాప్ ప్రారంభించిన డిసిసి ఉప అధ్యక్షులు ఏ భగవాన్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్. 1 తెలంగాణ పత్రిక





తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఫోటో స్టూడియో, వీడియో ప్రారంభోత్సవ నికి యజమాని బాలు ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని షాప్ ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏ .భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి, భగవాన్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగడం చాలా సంతోషదయకం అని చెప్పారు బాలు వ్యాపారంలో దినదిన అభివృద్ధి చెందాలని కోరారు అనంతరం షాప్ యజమాని బాలు దంపతులను భగవాన్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మరియు వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ అజీజ్ బాలు దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. షాప్ యజమాని వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉప అధ్యక్షులు ఏ భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి, చౌదర్ పల్లి సర్పంచ్ మెరిగె భారతమ్మ గోపాల్ , వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్ , నాయకులు టి శ్రీ రామ్ రెడ్డి, ఏ . రవి కిరణ్ రెడ్డి వద్దే రాజు , టి.రాఘు వెందర్ గౌడ్ (గట్టు) వి .యోగానంద రెడ్డి ఆర్ .భాస్కర్, పులిజాల విష్ణు , వి .సాయి, డి పర్వతాలు, కాలే కృష్ణయ్య, గ్రామస్తులు, యువకులు, మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

పి టి ఐ వ్యాయామ ఉపాధ్యాయులకు మినిమం స్కేల్ వర్తింప చేయాలి

- ఎస్ జి ఎఫ్ క్రీడల విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
- జిల్లా పేటా అధ్యక్షులు బాబు శ్రీనివాస్.

కరీంనగర్ నవంబర్ 1 తెలంగాణ పత్రిక

పి టి ఐ వ్యాయామం ఉపాధ్యాయులకు మినిమం స్కేల్ వర్తింప చేయాలని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ శాఖ అధ్యక్షులు బాబు శ్రీనివాస్ ప్రభుత్వానీ కోరారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం కరీంనగర్ జిల్లా స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించనున్న జిల్లా స్థాయి, జోనల్ స్థాయి, రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలను విజయవంతం చేసేదానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వచ్చే సంవత్సరంలో నిర్వహించనున్న వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఎన్నికలకు నెల రోజులు ముందుగానే వ్యాయామ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. జిల్లా లోని 16 మండలాలలో వ్యాయామ ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించ ఉన్నామని పేర్కొన్నారు. మరో అతిథి జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అన్ని క్రీడలను విజయవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. అలాగే జోనల్ స్థాయి క్రీడలను అంబేద్కర్ స్టేడియంలోనే



పూర్తిస్థాయిలో నిర్వహిస్తూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 13,, 14, 15 తేదీలలో సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ బాస్కెట్బాల్ పోటీలను అండర్ 17 విభాగంలో నిర్వహించనున్నమని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా, ప్రతిభ గల క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం టీఎస్ ప్రధాన కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్, పేటా టీఎస్ రాష్ట్ర ప్రతినిధి కే కృష్ణ, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జీ.ఓ 25 లో మార్పు తేవాలి:డి.టి.ఎఫ్

-ప్రాథమిక పాఠశాలల్లో 1ం5 సిస్టంను అమలు పరచాలి

పాలకుర్తి, నవంబర్ 01(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా డిటిఎఫ్ జిల్లా కమిటీ మీటింగ్ అధ్యక్షులు షరీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో విద్యారంగానికి సంబంధించిన అంశాలు, ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించిన అంశాలు, విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి సంబంధించిన అనేక అంశాల పైన సుదీర్ఘంగా చర్చ జరిగింది. ముఖ్యంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి జీవో 25 కొంతవరకు ఆటంకం కలిగిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం జీవో 25 లో పూర్తిగా మార్పులు తీసుకువచ్చి ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధాన ఉపాధ్యాయుని ,



ఐదుగురు ఉపాధ్యాయులు ఇవ్వడం ద్వారా విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధిలో ఘననీయమైనటువంటి మార్పులు వస్తాయని సమావేశం అభిప్రాయ పడింది. సాక్షాత్తు విద్యాశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్నటు వంటి ముఖ్యమంత్రి ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని అభిప్రాయ వ్యక్తీకరణ జరిగింది. అట్లాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము డెమొక్రటిక్ టీచర్స్ ఫెడ



రేషన్ కు తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సమావేశం హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలి పింది. ఈ సమావేశంలో అధ్యాపక జ్వాల సంపాదకురాలు కళావతి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసా చారి, ఉపాధ్యక్షులు టి శ్రీనివాసులు, శ్రీవాసరెడ్డి కార్యదర్శి దూడయ్య, స్టేట్ కౌన్సిలర్లు యాదయ్య , అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్,ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

-సీ.ఐ.టీ.యు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

పాలకుర్తి,నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రోజున పాలకుర్తి మండల కేంద్రంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సమావేశం పి బిక్షం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఐసిడిఎస్ లో తీసుకువచ్చిన ఆన్లైన్ శిశు మహిళా సమృద్ధి యాప్ లో అనేక సమస్యలు ఉన్నాయని దానివల్ల అంగన్వాడీ టీచర్లు ఆయాలు అనేక ఇబ్బందులు గత నెల రోజుల నుండి అంగన్వాడి కేంద్రాలలో పప్పులు గుడ్లు బాలామృతం



సరైన సమయానికి రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని దీనివలన లబ్ధిదారుల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయని అన్నారు. జిల్లాలో పక్కా భవనాలు లేక ఉన్న సెంటర్లో సరైన వసతులు లేక రికార్డులు భద్రపరచు కోవడానికి ఫర్నిచర్ బీరువాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. జిల్లాలో అసంపూర్తిగా ఆగిపోయిన పక్కా భవనాల నిర్మాణాలను వెంటనే వేగవంతం చేసి పూర్తి చేయాలని వారు అన్నారు. పెండింగ్ లో ఉన్న బిఎల్ఓ సర్ డ్యూటీలో బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రమంతా అన్ని జిల్లాలలో బిఆర్ఓ సబ్ డ్యూటీల బిల్లులు మంజూరైన జనగామ జిల్లాలో మంజూరు కాకపోవడం సరైనది కాదన్నారు. సాయంత్రం నాలుగు సమయం దాటిన తర్వాత రిపోర్టులు అంగన్వాడీ టీచర్లు మండల కేంద్రానికి తీసుకువచ్చి ఇవ్వాలని జిల్లాలో ఉన్న సూపర్వైర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. కావున జిల్లా కలెక్టర్ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల్ని సానుకూలంగా స్పందించి పరిష్కారం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బైరాగోని అంజుమ్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము మంగమ్మ సహాయ కార్యదర్శి ఎరవెల్లి సంతోష ఉపాధ్యక్షులు వినోద అమరావతి జిల్లా కమిటీ సభ్యులు శ్రావణి విజయలక్ష్మి లలిత అరుణ విమల నిర్మల జ్యోతి శోభారాణి రజిత రమ రజిత యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ శిలాఫలకానికి నాలుగున్నరేళ్లు... అయినా కదలని ఆసుపత్రి నిర్మాణం!



-ఫీల్లర్ల దశలోనే నిలిచిపోయిన ఆసుపత్రి పనులు

-ప్రజలకు అందని వైద్య సేవలు

ముధోల్:01నవంబర్(తెలంగాణ పత్రిక)

గత బీఆర్ఎస్ హయంలో 2022 సంవత్సరంలో ఎంతో ఆర్భాటంగా 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని అ ప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ శిలాఫలకానికి నేటితో నాలుగున్నరేళ్లు గడుస్తున్నా....ఆసుపత్రి నిర్మాణ పనులు మాత్రం అడుగు ముందుకు పడటం లేదు. మండల కేంద్రంలోని బాసర- బైంసా జాతీయ రహదారి వద్ద చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులు ఫిల్లర్ల దశలోనే నిలిచి పోయి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుంది. ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామీణ మారుమూల గ్రామాలకు చెందిన రోగులకు మెరుగైన



వైద్య సేవలు అందించాలని ఇప్పటివరకు జిల్లా అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. గతంలో ముధోల్,బాసర,తానూర్ మండలాలకు ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి తో రోగులతో కళకళలాడేది. 30 పడతల ఆసుపత్రి లో గ్రామీణ రోగులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఆస్పత్రి నిర్మాణ పనుల్లో నేడు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.నాలుగున్నరేళ్లుగా నిర్మాణం ముందుకు సాగకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు.శిలాఫలకాలు ఆవిష్కరించ డానికేనా అభివృద్ధి కార్యక్రమాలు.? ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రిని పూర్తి చేయడంలో ఎందుకీ జాప్యం? అంటూ ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్ర తినిధులు స్పందించి ఆసుపత్రి నిర్మాణ పనులను వెంటనే ప్రారం భించి, త్వరితగతిన పూర్తి చేయా లని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గొల్లమాడలో ఇంటింటికి రెండు చెత్త బుట్టలు, ప్లాస్టిక్ రహిత బ్యాగు పంపిణీ




నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 01 తెలంగాణ పత్రిక:

నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ గ్రామం-ఆరోగ్య గ్రామం లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి కుటుంబానికి శనివారం రెండు చెత్త బుట్టలు, ప్లాస్టిక్ రహిత బ్యాగు లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ చేన్న వసంత,లస్మయ్య, పంచాయతీ కార్యదర్శి సంధ్యారెడ్డి ప్రారంభించి గ్రామస్తులకు బుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఇంటింటికీ చెత్త సేకరణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేసి పరిశుభ్రతను కాపాడేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా బుట్టల్లో వేసి గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని గ్రామస్తులకు సూచించారు.గ్రామ వీధులు, కాలనీలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని, పరిశుభ్రత అనేది గ్రామపంచాయతీ ఒక్కదాని బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన గ్రామాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ భోజన, వెల్డింగ్ గంగాధర్, కాసారం గంగాధర్, గ్రామ పంచాయతీ సిబ్బంది రాము, నాకిడి లక్ష్మణ్, సంతోష్, నవీన్, భూమన్న తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్:31 చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది.

దోమకొండ పద్మశాలి ఎంప్లాయిస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి ,నవంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని అగ్రహారం పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం దోమకొండ పద్మశాలి ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షులుగా సామల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పొలాసపో చయ్య, కోశాధికారిగా అంకం సతీష్,సహాయ కోశాధికారిగా చింతల శ్రీకాంత్ సహాయ కార్యదర్శిగా గాలి సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సలహాదారులుగా ఐరేని నర్సయ్య, మేక రామచంద్రం, శ్రీరామ్ రమేష్,శ్రీమల్లే శంకర్, వడ్లకొండ రవీందర్, బోడ రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు.

చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



కల్వకుర్తి నవంబర్. 1 తెలంగాణ పత్రిక

న్యూఢిల్లీ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో ఢిల్లీ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసుశ్రీనివాస్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ మాజీ ఎంపీపీ రాగురాములు పెద్దూరు మాజీ సర్పంచ్ శ్రీశైలం తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని పార్టీ జెండాలతో తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు విలువను కాపాడాలనే అంశాలపై కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.....

ఆదిలాబాద్ గిరిజన గర్జన కు తరలిన బి ఆర్ ఎస్ నాయకులు

-మాజీ శాసనసభ సభ్యులు డాక్టర్ బాల్క సుమన్ ఆదేశాలతో

భీమారం, నవంబర్ 01, తెలంగాణ పత్రిక:



భీమారం మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆదివారం రోజున ఆదిలాబాద్ లో జరిగే రైతు గర్జన సభకు భీమారం మండల బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు కలగూర రాజకుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టి నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. అనంతరం కలగూర రాజకుమార్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఏ విధంగా మోసం చేసి అధికారంలోకి వచ్చిందో అన్ని గ్యారెంటీలు అమలు చేయలేక ఏ విధంగా ప్రజలను ఇబ్బంది పెడుతుందో బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పాలని ప్రజల, రైతు ల పక్షపాతి పక్షపాతి అయిన బి ఆర్ ఎస్ పార్టీని గెలిపిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ దాసరి మణిదీపక్,టి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు రాజేష్ నాయక్, యూత్ నాయ కులు చింతం తిరుపతి, రాజు నాయక్, దాంపూర్ మాజీ ఉపసర్పంచ్ సంతోష్, నవీన్ నాయక్, గుడిమల్ల వెంకట్, పాక్స్ డైరెకర్ పానుగంటి లచ్చన్న, మేకల రాజబాబు, కిరణ్ నాయక్, చకినారపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న సామాజిక కోణాలు

-లెక్చరర్ఉమాశేషా రావు

కామారెడ్డి, నవంబర్ 1,(తెలంగాణ పత్రిక)

ఒకప్పుడు మనిషి విలు వ ను అతడి వ్యక్తిత్వం తో కొలిచే వారు,ఇప్పుడు ప్యాకేజీతో కొలుస్తు న్నారు. జీవిత భాగ స్వామి ఎంపిక సమయంలో వినిపించాల్సిన 'మంచి అబ్బా యి మంచి అమ్మాయి అనే మాటల్ని 'మంచి ప్యాకేజీ' అనే మాట ఆక్రమిస్తోంది.ఇదిమనం జీవితాన్ని అర్థం చేసుకునే దృ క్పథంలోవచ్చినమార్పు.జీవిత భాగస్వామి ఎంపిక అనేది వ్య క్తిత్వాలు, విలువలు, అభిరు చుల ఆధారంగా జరగాల్సిన ప్రక్రియ. కానీ ప్రస్తుతం అది ప్యాకేజీలు, స్థిరాస్తుల ఆధా రంగా జరిగే వ్యవహారంగా మారిపోతోంది. ఆర్థిక స్థిరత్వం అవసరమే. కానీ అదే వ్యక్తి విలువను నిర్ణయించే ప్రమా ణంగా మారిపోతే, మనం అప సవ్య దిశలో ప్రయాణిస్తున్నట్టే. వివాహం రెండు బ్యాంకు ఖా తాల కలయిక కాదు, రెండు హృదయాల కూడిక. జీవితాం తం ఒకరికొకరు తోడుగానిలబ డే ఇద్దరు వ్యక్తుల సంయుక్త ప్రయాణం. జీతం మనకు సౌకర్యాలను అందించగలదు, కానీ జీవితానికి ఆర్థాన్ని ఇవ్వ లేదు. డబ్బు ఇంటిని నిర్మించ గలదు, కానీ కుటుంబాన్ని నిర్మించలేదు. అధిక ఆదాయం భౌతిక భద్రతను కల్పించగల దు, కానీ భావోద్వేగ భద్రతను కల్పించలేదు. సంపద విజ యానికి



గుర్తుగా నిలవగలదు, కానీ సంతృప్తికి ప్రమాణం కాలేదు. జీవన బంధమైన వివాహంలో జీతానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. వ్యక్తి స్వభావం, సంస్కారం, బాధ్యత, కుటుంబ విలువలు, పరస్పర గౌరవం వంటి అం శా లుమరుగునపడిపోతున్నాయి నేటి యువతలో చాలామంది తమ విద్యను, ఉద్యోగాన్ని, ప్ర తిభను వ్యక్తిత్వ వికాసానికి సాధనాలుగా కాకుండా, అధిక జీతాన్ని సాధించే మార్గాలుగా మాత్రమే చూస్తున్నారు.విలువ లను పక్కన పెట్టికేవలంసంపా దన చుట్టూనే జీవితాన్ని నిర్మిం చుకోవడం ప్రమాదకరమైన ధోరణి.అధిక జీతం పొందు తున్నవాళ్లంతా సంతోషంగా ఉంటారని చెప్పలేం. అలాగే సాధారణ ఆదాయం ఉన్న వ్యక్తి అసంతృప్తితో జీవిస్తున్నా డనీ చెప్పలేం. సంతోషాన్ని నిర్ణయించేది సంపాదన కాదు, సంతృప్తి, ప్రేమ, పరస్పర అవ గాహన, గౌరవం, కష్టసుఖాల్లో తోడుగా నిలిచే మనస్తత్వం వంటి అంశాలే వైవాహిక జీవి తాన్నిఆనందంగానిలబెడతాయి. వివాహానంతరం ఉద్యో గంలో మార్పులు రావచ్చు, ఆర్థిక పరిస్థితులు మారొచ్చు, ఆరోగ్య సమస్యలు ఎదురు కావచ్చు. అలాంటి సమయం లో జీవిత భాగస్వామి వ్యక్తి త్వమే జీవితాన్ని నిలబెడు తుంది. జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు జీతాన్ని మాత్రమే కాకుండా వ్యక్తి త్వాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. మంచి నడవడిక బాధ్యత,సంస్కారం, కుటుంబ విలువలు ఉన్న వ్యక్తిని జీవిత భాగస్వామిగా ఎంచుకునేలా తల్లిదండ్రులు పిల్లలకు మార్గ నిర్దేశం చేయాలి.భార్యాభర్తల మధ్య ప్రేమ, నమ్మకం, పర స్ప ర గౌరవం అనేవీ జీవితాంతం నిలిచే నిజమైన సంపదలు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యనీ జీతం పరిష్కరించ లేకపోవచ్చు. కానీ దంపతుల మధ్య ఉండే ప్రేమ, ఆప్యా య త, పరస్పర విశ్వాసం ఎన్నో సమస్యలను అధిగమించే శక్తినిస్తాయి. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలిచే మనసుంటే, సమస్య చిన్న దవుతుంది, ప్రయాణం తేలిక వుతుంది. నేటి యువత వివా హబంధాన్ని జీతంతో కాకుం డా జీవితంతో ముడిపెట్టి చూ డటం నేర్చుకోవాలి.

గంజాయి నిర్మూలనకు దమ్మపేట పోలీసుల ఉక్కుపాదం!

-గంజాయి సేవిస్తున్న ఆరుగురి గుర్తింపు.. మరో ఇద్దరి వద్ద పావు కిలో గంజాయి స్వాధీనం

-ఆరుగురిని డీ-అడిక్షన్ కేంద్రానికి తరలింపు.. ఇద్దరికి రిమాండ్

దమ్మపేట, నవంబర్ 1తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు, దాడులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా దమ్మపేట పోలీసులు గంజాయి వినియోగదారులు, విక్రేతలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపట్టారు. గంజా యి సేవిస్తున్న ఆరుగురిని గుర్తించడంతో పాటు, గంజాయి కలిగి ఉన్న మరో ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు పావు కిలో గంజాయిని స్వాధీ నం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు, పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ సూచనల మేర కు దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ బి. రాజే ష్ కుమార్ తన సిబ్బందితో కలిసి అక్టోబర్ 31న ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్ధంపేట గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో



గంజాయి సేవిస్తున్న ఆరుగురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. యాంటీ డ్రగ్ పెట్రోలి ంగ్‌లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. విచారణలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న మరో ఇద్దరి వివ రాలు వెలుగులోకి రావడంతో పోలీసులు వారిని కూ డా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పావు కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 12,500 ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో గంజాయి సేవించిన ఆరుగురిని, గంజాయితో పట్టు బడిన ఇద్దరిని పోలీసులు దమ్మపేట కోర్టులో హాజరు పరిచారు. గంజాయి సేవించిన ఆరుగురిని డీ-



అడిక్షన్ కేంద్రానికి తరలించగా, గంజాయి కలిగి ఉన్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండా లని, మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి, భవిష్య త్తుకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పోలీసులు హెచ్చరిం చారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, నిల్వలు, వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

చలో ఢిల్లీ -- ఓటు బచావో, దేశ్ బచావో

మెదక్‌జిల్లాచిన్న శంకరంపేట(తెలంగాణపత్రిక)నవంబర్ 1

చిన్నశంకరంపేట:- ఇండియా కూటమి పిలుపు మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఓటు బచావో -- దేశ్ బచావో నిరసన కార్యక్రమంలో ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను, ఓటు చోరీ ఆరోపణల ను ఖండిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మరి



యు ప్రతి ఓటు విలువను కాపాడేందుకు నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిం దని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మా మద్ద తు తెలియజేయడం జరిగింది. ఓటు మన హక్కు -- ప్రజాస్వామ్యం మన బాధ్యత! ఓటు బచావో -- దేశ్ బచావో! ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందా ం -- రాజ్యాంగ విలువలను నిలబెట్టు కుందాం!.. అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న శంక రంపేట మండలం లో నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు ణతీ. హలవత్ మోహన్ నాయక్, ఉపా ధ్యక్షు లు సింగమొల్ల ఉదయ్ కుమార్, ప్రధాన కార్య దర్శి శంభుని రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు తా జా మాజీ ఎంపిటిసి ఉప్పలపు శివకుమార్, యువ నాయకులు పొట్టి శివరాజ్ ముదిరాజ్, శేరి స్వామి పాల్గొన్నారు.

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) నవంబర్ 1

చిన్నశంకరంపేట మండల కేంద్రంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో చిన్న శంకరం పేట బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకు ంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా పేల్చి ఆనందోత్సాహాల మధ్య సంబరా లు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దేశంలోనే అతి చిన్న వయసు కలిగిన ఎమ్మెల్యేలలో ఒకరని పేర్కొన్నారు. యువ నాయకుడిగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. మాజీ



అధ్యక్షుడు సాన సత్యనారాయణ మాట్లాడుతూ.. యువ ఎమ్మెల్యే రోహిత్ రావు తన తండ్రి మైనంపల్లి హనుమంతరావు అడుగుజాడల్లో నడుస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండా లని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభి వృద్ధి కార్యక్రమాలతో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పుల్లా రావు, ప్రవీణ్ కుమార్, అశోక్ నాయక్, చిన్నశం కరంపేట మాజీ ఉపసర్పంచ్ జీవన్, కాంగ్రెస్ మం డల కోశాధికారి తిగుళ్ల బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు రాజాసింగ్, యాదగిరి, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక కార్యాలయం

-వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎస్పీ నరసింహ



సూర్యాపేట, నవంబర్ 01 తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి :

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ కోమటికుంటకు వెళ్లే మార్గంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ భవన నిర్మాణానికి ఎస్పీ నరసింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందినప్పటికీ పోలీసుల మధ్య ఉన్న అనుబంధం, ఆత్మీయత ఎప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ అధికారులు, సిబ్బంది ఒకరికొకరు అండగా ఉంటూ తమ సమస్యలను పరస్పర సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. అసోసియేషన్ సభ్యుల సంక్షేమ కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు విశేష సేవలందించిన రిటైర్డ్ పోలీసుల సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి, కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి, అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కార్యదర్శి పి. పుల్లయ్య, ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, జిల్లా పోలీస్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జనరల్ సెక్రటరీ వై. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో 'ఓట్ చోరీ'కి వ్యతిరేకంగా కాంగ్రెస్ సమరభేరి!

-ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి నిరసనలో పాల్గొన్న పెద్దవంగర మండల కాంగ్రెస్ నేతలు

-రంగు మురళి గౌడ్, దాసరి శ్రీనివాస్ హాజరు





పెద్దవంగర, నవంబర్ 1: తెలంగాణ పత్రిక

దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ లక్ష్యంగా నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక మహా ధర్నా కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముసుకు మహేందర్, భాష ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి పాల్గొని నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి ఓటు విలువను కాపాడాల్సిన అవసరం ఉందనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు భాగస్వాములయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ జాతీయ స్థాయి నిరసన కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం తరఫున ఎమ్మెల్యేతో కలిసి పెద్దవంగర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ఢిల్లీలో 'దేశ్ బచావో -- ఓటు బచావో' కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ నాయకులు

రాహుల్ గాంధీ పిలుపుతో ప్రజాస్వామ్య పరిరక్షణకు సంఘీభావం -- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి (బాస్) ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం । సెప్టెంబర్ 1: యాదాద్రి భువనగిరి జిల్లా:

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహించిన 'దేశ్ బచావో -- ఓటు బచావో' కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి (బాస్) ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాజ్యాంగ విలువలను కాపాడటం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడి ఓటుకు విలువ ఉంటుందని, ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవు, పట్టణ అధ్యక్షుడు జానకి రాములు, పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భీమా నాయక్ పాల్గొన్నారు. అలాగే మత్స్యగిరి, గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్లు, మండల నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు పాశం సత్తిరెడ్డి, పలుసం సతీష్ సమ రామిరెడ్డి ఐటిపాముల రవీందర్ బద్దం సంజీవరెడ్డి, పాలకూర్ల వెంకటేశం, ఎమ్మె మల్లేశం, గుండు దానయ్య, మామిడి సత్తిరెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వలిగొండ పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్‌తో పాటు భువనగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాహుల్ గాంధీ పిలుపుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని పేరు కేసీఆర్

-మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలన్నదే ప్రజల ఆకాంక్ష!

-బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు సలాలి సమాధానం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) నవంబర్ 1

ఎక్కడ చూసినా ఒకటే చర్చ..ఎవరిని కలిసినా ఒకటే మాట..తెలంగాణకు కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, సిరికొండ మధుసూదనాచారి వీరాభిమాని సలాలి సమాధానం తెలిపారు. ఆదివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి, ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ వంటి అనేక పథకాలతో రాష్ట్ర అభివృద్ధికి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. అధికారం శాశ్వతం కాదు..కానీ ప్రజల కోసం చేసిన పనులు, ప్రజల మనసుల్లో సంపాదించుకున్న స్థానం చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమన్నారు. నేడు తెలంగాణ భవిష్యత్తు, అభివృద్ధి, రైతుల సంక్షేమం గురించి ప్రజల్లో జరుగుతున్న చర్చల్లో కేసీఆర్ పేరు వినిపిస్తోందని, ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయాలకు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువ ఉందన్నారు. తెలంగాణ గడ్డపై ప్రజల అభిప్రాయాలకు ప్రతిధ్వనిగా..ప్రజాస్వామ్య మార్గంలో ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ ముందుకు సాగాలన్నారు.

రోడ్డుపై దాన్యం పోయడం వల్ల రోడ్డు ప్రమాదాలు ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లే అవకాశం ఉంది

కామారెడ్డి ,నవంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతులు పోలీసులకు సహకరించాలని. రైతుల భద్రతతో పాటు ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని రోడ్లపై వరి ధాన్యాలు పోయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా సదాశివ్ నగర్ ఎస్సై పుష్పరాజ్ సూచించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ సూచించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో కొన్ని గ్రామాలో వరి కోతలు జోరుగా సాగుతున్న వేళ రైతులు ధాన్యాన్ని ఎండబెట్టే పనుల్లో మునిగిపోయారు అయితే కొన్ని గ్రామాలలో కొందరు రైతులు తమకు కేటాయించిన కల్లాల్లో కాకుండా రోడ్డుపైనే వారి ధాన్యాన్ని ఎండబెడుతున్నారని తుది అటువైపు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సదాశివ నగర్ మండలంతో పాటు చుట్టు పక్కల గ్రామాలలోని రోడ్డుపై దాన్యం కుప్పలు కనిపిస్తున్నాయి తుది ఎప్పుడు ఏ ప్రమాదం ఏ ప్రమాదం జరుగుతుందొనని వాన దారులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో మరింత ప్రమాదం. పగటిపూట రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పలు కనిపించిన రాత్రివేళ వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదని చెప్పవచ్చు ముఖ్యంగా సింగిల్ రోడ్డుపై ఎదురుగా మరో వారం వస్తున్నప్పుడు దాని లైట్ వెలుతురు ఎదురుగా వెళ్తున్న మరొక్క వాహనం నడిపే వ్యక్తి



కళ్ళల్లోకి నేరుగా పడటం వల్ల రోడ్డుపై ఉన్న దాన్యం కుప్పలు సరిగ్గా కనిపించడం లేదు వాహనాలు ధాన్యం కుప్పల పైకి వెళ్లడం లేదా రోడ్డు కనిపించక రోడ్డు కిందికి వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది ద్విచక్ర వాహనదారులకు కూడా ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదం జరిగే ముప్పు ఉంది. రాళ్లు కట్టెలు పెడితే ప్రమాదమే రోడ్డుపై దాన్యం పోసిన కొందరు రైతులు వాహనదారులకు కనిపించేలా హెచ్చరికలు పెట్టకుండా రాళ్లు కట్టెలు పెట్టుకున్నారు. చీకట్లో అవి కనిపించకపోతే వాహనాలు వాటిని ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దాన్యం కుప్పలపై దూరం నుంచి కనిపించేలా హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనదారులు కూడా జాగ్రత్త పడాలి. కొన్ని గ్రామాల్లో రైతులు అత్యవసర పరిస్థితిల్లో వరి ధాన్యం ఎండబెడితే వాహనదారులు కూడా అప్రమత్తంగా ఉండాలి. వాన దారులు రోడ్డుపై దాన్యం కుప్పలు ఉన్నచోట వేగం తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలి ముఖ్యంగా రాత్రి సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి రైతులు సొసైటీలు ఐకెపి కేంద్రాల నిర్వాహకులు. సమన్యాయంతో వ్యవహరిస్తే ధాన్యం ఆరబెట్టే సమయంతో పాటు రోడ్డు భద్రతలను కూడా నివారించవచ్చు. రైతులు వీలైనంత వరకు తమకు కేటాయించిన కల్లాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి. ఇటీవల కొంతమంది రహదారిపై వడ్లు మొక్కలు ఇతర ధాన్యాన్ని ఆరబెడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని ఇది చట్టరీత్యా నేరమని ప్రమాదకరమని అన్నారు. దీనివల్ల ప్రాణనష్టం జరిగితే దానికి పూర్తి బాధితులు ధాన్యం ఆరబెట్టిన వారేనన్నారు ఇకపై ఎవరు ప్రధాన రహదారిపై గ్రామ రహదారులపై ధాన్యం మారబెట్టరాదని నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేసి జరిమానా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని దీనివల్ల జరిగే ఏ ప్రమాదానికైనా రోడ్డుపై పోసిన ధాన్యం యజమానిదే బాధ్యత వహించాలా ఉంటుందని సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

ఎలెక్ట్రీషియన్ ట్రైనీ, కేటగిరీ-1 పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 1

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఎలెక్ట్రీషియన్ ట్రైనీ, కేటగిరీ-1 పోస్టులను అంతర్గత అభ్యర్థు లతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ - పిజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహి ంచటం జరిగింది. ఎలెక్ట్రీషియన్ ట్రైనీ, కేటగిరీ-1 '63' ఖాళీల కు గాను అర్హులయిన '282' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా '258' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష విజిలెన్స్ - సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ - పిజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ - ఆర్‌సి ఏ.జే.ఎం మురళీధర రావు జిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటు





ందని, దళారులకు ఎలా ంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆది వారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయ టం జరుగుతుంది అని తెలియ జేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం (పర్సనల్) ఈఈ - ఆర్‌సి ఏ.జే.ఎం మురళీధర రావు జిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు, ఏజిఎ ం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, డిజిఎం(పర్సనల్) బి.సమ్మ య్య డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్ లు షిండే సాయినాథ్, జి.శ్రీహరి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి. జాకీర్ హుస్సేన్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద ఇతర అధికారులు, విజిలెన్స్ ఉ సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు వంగ రాజేశ్వర్ రెడ్డి చేయూత





-కష్టకాలంలో బాధిత కుటుంబాలకు చేయూత

-మానవతను చాటిన వంగ రాజేశ్వర్ రెడ్డి

నంగునూరు, నవంబరు 1(తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి నిరూపించారు. నంగునూరు మండలంలోని రెండు బాధిత కుటుంబాలకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఆదివారం ఆర్థిక సాయం అందించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన అక్కోజు ఈశ్వరయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న విషాద సమయంలో వారికి ధైర్యం చెప్పా రు. తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5,000 అందజేశారు. నంగునూరు మండలంలోని ముండ్రాయి గ్రామానికి చెందిన రాగుల స్వామి మరణించిన విషయం తెలుసుకున్న ఆయన, మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యుల బాధను పంచుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యుడిని కోల్పోవడం తీరని లోటని, ఆపదలో ఉన్న కుటుంబాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం అందించాలన్నారు. అవసరం వచ్చినప్పుడు బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. రెండు కుటుంబాల విషాద సమయంలో స్పందించి, వారికి ఆర్థికంగా చేయూత అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి మానవీయతను స్థానికులు అభినందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటాలి

-జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

-క్రీడాకారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పిలుపు

నవంబర్ 01 సూర్యాపేట:

గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు ఎంతో ఆదరణ ఉందని,ఈ క్రీడలో ప్రతిభ కనబరిచే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ బాలుర జిల్లా కబడ్డీ ఎంపిక పోటీలను కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ఎంపిక పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,పట్టుదల, స్నేహభావం పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన 25 మంది క్రీడాకారులను జిల్లా జట్టు శిక్షణ శిబిరానికి ఎంపిక చేశారు. వీరు నవంబర్ 12 నుంచి 14 వరకు వికారాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు,చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఎస్.కె.ఇమామ్, రవీందర్ రెడ్డి,రమేష్ బాబు, ఇంద్రారెడ్డి, కోటి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.